# కర్నూలు | నంద్యాల
# వార్త

25 జనవరి 2023 బుధవారం పేజీలు 4


## హంద్రీ నదిపై హైలెవెల్ బ్రిడ్జికి శంఖుస్థాపన చేసిన మంత్రి బుగ్గన

- హాజరైన ఎమ్మెల్యేలు, వైకాపా నేతలు

**కోడుమూరు,జనవరి 24, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం గోరంట్ల,క్రిష్ణగిరి మండలాల గ్రామాలకు వెళ్లే రహదారిలో మధ్యలో ఉన్న హంద్రీ నదిపై రూ.21 కోట్లతో నిర్మించ తలపెట్టిన హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి భూమి పూజ చేశారు. రాష్ట్రంలో వైకాపా పాలన వచ్చి మూడున్నర ఏళ్ల కాలం పైబడినా ఇంత వరకు నిర్వహించని ప్రభుత్వ కార్యక్రమాన్ని గోరంట్ల గ్రామంలో భారీ స్థాయిలో చేపట్టిన కార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్,గ్రామ సర్పంచ్ సద్దల బాలక్రిష్ణలు ప్రత్యేక చొరవ చూపి విజయవంతం చేసుకున్నారు. ఇక్కడకు వచ్చిన వైకాపా అతిరథ మహారథులంతా గోరంట్లకు వచ్చిన సందర్భంగా ఆ నేతలకు, అధికార గణానికి ఘనంగా స్వాగతం పలికారు. అంతకు ముందు వారంతా గ్రామంలోని శ్రీలక్ష్మీమాధవుల సన్నిధిలో పూజలు చేశారు. అనంతరం జరిగిన శంఖుస్థాపనకు వచ్చిన వారంతా భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు,పత్తికొండ నియోజకవర్గాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఈ మార్గాన చేపట్టిన పాదయాత్రలో హంద్రీ నదిపై నడక సాగించే ప్రజలకు కలిగే ఇబ్బందులను గుర్తించి ఎన్నికలల్లో గెలిచి అధికారం చేపట్టిన ఏడాదిల్లోగా ఇక్కడ బ్రిడ్జి నిర్మాణాలు చేపడుతామని ఇచ్చిన హామి నేడు రూపకల్పన చేశారని ఇక్కడకు వచ్చిన ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవకుమార్,జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్,పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కర్నూలు నగర మేయర్ బి.వై



రామయ్య, కుడా చైర్మన్,కోడుమూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జు కోట్లహర్షవర్ధన్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు అమడగుంట్ల క్రిష్ణారెడ్డి, పంచాయతీరాజ్ (పిఐయు) ఎస్.ఇ సుబ్రమణ్యం,ఇ.ఇ మద్దన్న,డి.ఇ కుబేదేశ్వర్,ఎఇఇ విజయకుమార్, కోడుమూరు ఎంపిపి రూతమ్మ,జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి, ఎంపిడివో చంద్రశేఖర్,తాహశీల్దార్ శేషఫణి,విఆర్వోలు ఎల్లప్ప,నారాయణ తదితరులు హాజరయ్యారు.

---

సర్కారు పేదలకు అందించే సబ్సిడీ బియ్యం తినే పందికొక్కులు సమాజంలో దర్జాగా తిరుగుతున్నాయి. అందులో కొందరు బడా వ్యాపారుల ముసుగులో ఖద్దరు బట్టలు వేసుకుంటే... మరికొందరు కాకి బట్టలు వేసుకున్నారు... ఇంకొందరు అధికారులుగా చలామణి అవుతున్నారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు పలు రంగాలకు చెందిన వ్యక్తులు అందినకాడికి దండుకుంటున్నారు. వారి అక్రమ సంపాదన కారణంగా పేదలకు అందాల్సిన బియ్యం పెద్దలకు ఫలహారంగా మారింది. ఈ విషయం ఇప్పుడు మీడియాలో రావడంతో విషయం వెలుగులోకి రాలేదు. ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న వ్యవహారం. పూర్తిగా ఇదే వ్యాపారం చేస్తూ కోట్లకు పడగలెత్తిన డాన్ లాంటి వ్యాపారులు ఉన్నారు. పేదల కడుపు నింపాల్సిన బియ్యం బీరు ఫ్యాక్టరీలలో ప్రత్యక్షమవుతుంది. అంతేకాక కొన్ని రైస్ మిల్లులలో మరోసారి పాలిష్ చేసి సన్న బియ్యంలో కల్తీ చేసేందుకు ఉపయోగపడుతుంది. కానీ ఆకలి తీరాల్సిన బడుగు జీవి మాత్రం సర్కారీ రేషన్ బియ్యం సరిగా అందక నానా పాట్లు పడుతున్నాడు.

• వివరాలు 2లో

### రూ.కోట్లకు పడగలెత్తిన సబ్సిడీ బియ్యం ఢాన్‌లు

- పేదల బియ్యం అమ్మడంలో సివిల్ సప్లై అధికారుల హస్తం..?
- విజిలెన్స్ అధికారుల నిర్లిప్తతపై విజిలెన్స్ బాస్ బాగ్చీ అసంతృప్తి
- అక్రమ రవాణాదారులపై పిడి యాక్ట్ పెట్టాలి.. ఆస్తులు సీజ్ చేయాలి
- పోలీసులు పటిష్ట నియంత్రణ ఏర్పాటు చేయాలి

కర్నూలు, ప్రభాతవార్త :




# రేషన్ బియ్యం.. తింటున్న పందికొక్కులు..!

---

### మండ్లెంలో..
## రైతు ఆత్మహత్య..!

**జూపాడుబంగ్లా, జనవరి 24 ప్రభాతవార్త :** అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకట సుబ్బయ్య తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. మండ్లెం గ్రామానికి చెందిన రైతు బాల గంగాధరెడ్డి(26) తనకున్న 7 ఎకరాల పొలంలో మిరప, మొక్కజొన్న,పత్తిపంటలు సాగు చేసేవారు. దీంతోపాటుగా ఎకరా రూ 25 వేల రూపాలయ ప్రకారం 18 ఎకరాలు కౌలు తీసుకుని వివిధ రకాల పంటలు సాగు చేశాడు.పంటల సాగు నిమిత్తం దాదాపుగా రూ10 లక్షల వరకు అప్పులు చేశారు. ఆశించిన పంటల దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు.అప్పులు ఇచ్చిన వారి నుండి ఒత్తిడి అధికం కావడంతో తనకున్న కొంత పొలాన్ని అమ్మి కొంత వరకు అప్పులు చెల్లించారు. అయినా అప్పులు తీరక పోవడంతో తీవ్ర మస్తాపానికి గురైయారు.కుటుంబ సభ్యులంతా సోమవారం రాత్రి గాఢన్నిద్రలో వుండగా బాల గంగాధరెడ్డి బెడ్‌రూంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం తెల్లవారు జామున బాల గంగాదర్ రెడ్డిని చెల్లెలు గాయత్రి నిద్రలేపేందుకు వెళ్లగా విగతజీవుడుగా పడివుండటాన్ని గమనించిన ఆమె కేకలు వేయడంతో తల్లిదండ్రులు కుమారుని వద్దకు వెళ్లి చూడగా అప్పటికే గంగాదర్‌రెడ్డి మ ృతిచెందాడు. చేతికొచ్చిన కుమారుడు మ ృతి చెందడంతో ఆ కుంటుబం శోకసంద్రంలో మునిగిపోయింది. మ ృతుని తండ్రి మురళీధర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం నందికొట్కూరులోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



---



## శ్రీరస్తు.. శుభమస్తు..!

- మాఘమాసంలో పెళ్లిళ్ల సందడి..
- నేటి నుంచి ముహూర్తాలు..
- కళ్యాణ మండపాల ధరలకు రెక్కలు..
- పురోహితులు, షామియాన ధరలకు మితిలేదు..

**కోసిగి, జనవరి 24, ప్రభాతవార్త** "శ్రీరస్తు.. శుభమస్తు.. శ్రీకారం చుట్టుకుంది పెళ్లీపుస్తకం.. ఇక ఆకారం దాల్చుతుంది కొత్త జీవితం" ప్రతి ఒక్కరి జీవితంలో మరచిపోలేని ఘట్టం పెళ్లి.. అటువంటి పెళ్లి ఎప్పుడు చేసుకోవాలంటే ఎవరైనా వెంటనే చెప్పే మాసం.. మాఘమాసం.. ఎందుకంటే పెళ్లిళ్లకు పెట్టింది పేరు మాఘమాసం.. ఈ మాసంలో ఉన్నంత బలమైన ముహూర్తాలు మరే మాసంలో ఉండవని పండితులు, పురోహితులు చెబుతున్నారు.. అందుకే అందరూ అత్యధికంగా ఈ మాసానికి ప్రాధాన్యత ఇస్తారు.. ఈమాసంలోని ముహూర్తాల్లో పెళ్లిళ్లు చేసుకుంటే దాంపత్య జీవితం నిండు నూరేళ్ల పాటు సంతోషాలతో ఉంటుందని పురోహితులు సూచిస్తున్నారు.. మాఘమాసం ఈ నెల 22 నుండి ప్రారంభం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పెళ్లి సందడి సంతరించుకుంది.. ముఖ్యంగా ఈ మాసంలో పదకొండు సుముహూర్తాలు ఉండడంతో వేలాది జంటలు మాంగల్య బంధంతో శ్రీరస్తూ..శుభమస్తూ అంటూ ఒక్కటి కానున్నారు.. ప్రధానంగా ఈ పెళ్లీలకు సందందించి కళ్యాణ మండపాల దరలకు రెక్కలొచ్చాయి.. దీంతో ఒక్కరోజు అద్దె సుమారు లక్షల్లో ఉన్నదని తెలుస్తోంది.. ఈ పెళ్లిలు సీజన్ మొదలు కావడంతో కళ్యాణ మండపాల యజమానులు, పురోహితులు, పూలతో అలంకరించే వారు పనులలో నిమగ్నమవుతున్నారు.. క్యాటరింగ్, పురోహితులు.. షామియాన, కార్ ట్రావెల్స్, వంటి వాటి దరలకు రెక్కలొచ్చాయని చెప్పవచు..

**మాఘమాసంలో మంచి ముహూర్తాలు:**

ఈ మాఘమాసంలోని పెళ్లీలకు సంబందించి ఈ నెల 25 తేది నుండి ముహూర్తాలు ప్రారంభం కానున్నాయి.. దీంతో పాటు 26, 27, 28, తేదీలు, అలాగే ఫిబ్రవరి 1, 8, 9, 10, 11, 12, 15 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు..

**బలమైన ముహూర్తాలు:**

ఈ మాసంలో అన్ని నక్షత్రాల వారికి బలమైన ముహూర్తాలొచ్చాయి.. ఇందులో ఎనిమిది ముహూర్తాలు మరింత మంచివి.. ఈ నెల 25, 26, 27, 28, ఫిబ్రవరి 8, 9, 10, 11, తేదీలలో మరిన్ని పెళ్లీలు జరుగుతాయి.. ఆ తరువాత వచ్చే ఫాల్గుణ మాసం శూన్యమాసమని వివాహాలు పెద్దగా జరగవని, ఆ తరువా ఉగాది అనంతరం మార్చి 29 నుంచి ఏప్రిల్ 25 వరకు గురుమౌఢ్యమి కారణంగా పెళ్లీలు జరగవని పురోహితులు తెలుపుతున్నారు.. అందుకే మాఘమాసం ఎప్పుడొస్తుందో..మౌనరాగాలు ఎన్ని నాళ్లో.. అంటూ యువతులపై సిని గేయ రచయిత తెలుపుతున్నాడు..

---

## వైసిపి ప్రభుత్వం.. ఫ్రీ ప్రభుత్వం అయింది

: వైసిపి ప్రభుత్వం పరిపాలన ఇవ్వడంలో విఫలం..
: రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నెలకొంది..
: ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు ఇవ్వలేకపోయింది
: కేంద్ర నిధులను పేర్లు మార్చి తప్పుదోవ పట్టించిన వైసిపి ప్రభుత్వం..
: కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి దేవుసిన్హ్ చౌహన్ కామెంట్స్..



**కర్నూలు క్రైమ్,జనవరి,24,ప్రభాతవార్త :** ఏపిలో జగన్ మంచి పరిపాలన ఇవ్వడంలో విఫలం అయ్యాడు అని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పేర్లు మార్చి తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి దేవుసిన్హ్ చౌహన్ ఆగ్రహం చెందారు. ఆయన మాటాడుతూ మంగళవారం బీజేపి అధిష్టానం నిర్ణయం మేరకు కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి దేవుసిన్హ్ చౌహన్ రెండు రోజుల పాటు కర్నూలు జిల్లాలో పర్యటన చేశారు. చివరిరోజు కర్నూలు జిల్లాలో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పర్యటన వివరాలు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంత ఫ్రీ ప్రభుత్వం అయిందని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇక్కడి ప్రజలు ఉపాధి కరువై ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నట్లు పేర్కొన్నారు.కేంద్ర నుంచి వచ్చిన ఫండ్స్‌ను పేరు మార్చి వైసిపి ప్రభుత్వం డబ్బులు వాడుకుంటున్నారని ఆవేదన చెందారు.గ్రామ అభివృద్ధికి ఇచ్చిన నిధులను ఈ ప్రభుత్వం కనీసం సమాచారం ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన నిధులను వాడుకుందన్నారు. రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నెలకొంది ప్రజాస్వామ్యానికి వైసిపి ప్రభుత్వం తూట్లు పోడుస్తోందని చెప్పారు. రాష్ట్రంలో కనీసం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఇవ్వలేక పోయిందని ఏద్దేవా చేశారు.రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వం పై మండిపడుతున్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి కి ఒక్క సీట్ కూడా సాధించలేదన్నారు.వచ్చే ఎన్నికల్లో బీజెపికి రాష్ట్ర ప్రజలు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్రంలక్షలలోఇళ్లనిర్మాణం చేసుకోవడానికి నిధులు ఇచ్చిన ఈ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేయలేదు.కనీస వసతులు కూడా కల్పించలేదని ఆగ్రహం చెందారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందచేసే ఆయుష్మన్ కార్డు ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ఇచ్చారన్నారు.ఇండస్ట్రియల్ కారిడార్ కేంద్రం ఇచ్చింది.కానీ రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వడానికి సిద్దంగా లేదన్నారు.మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న పథకాలను జగన్ మోహన్ రెడ్డి రంగులు కొట్టి తప్పుదారిలో వెళుతున్నారు.కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్రంలో ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని రకాల సహకారం ఇస్తుంది.ఈ సందర్భంగా అనేక నిధులను విడుదల చేయడం జరుగుతుంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం హామీలే కానీ అమలులో విఫలం చెందినట్లు పేర్కొన్నారు.రాయలసీమ డిక్లరేషన్ లో ఎమి చెప్పామో దానికి తగ్గట్లుగా కేంద్ర ప్రభుత్వం చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం అన్నారు.సిద్దేశ్వరం వద్ద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు గురించి ప్రజలు అడుగుతున్నారు.తీగల వంతెన కాకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ కావాలని ప్రజల నుంచి డిమాండ్ ఉందన్నారు.దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.ఏపీ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో సహకారం ఇస్తుందన్నారు.రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం తన పరిధిలోని ఉంటూ పనిచేస్తుంది.మేము ముందుగానే చెక్ డ్యాం కమ్ బ్రిడ్జి కట్టాలని కోరాము.బ్రిడ్జి నిర్మాణం పై మూడు రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ డ్యామ్ గురించి ముందుకు రావడం లేదన్నారు.జనసేన బిజెపి సంభందాలు ఇప్పటి వరకు బాగా ఉన్నాయి.అప్పటి పరిస్థితులను బట్టి పార్టీ నిర్ణయం తీసుకుటుంది. అధిష్టానం క్లియర్‌గా జనసేనతో కలిసి ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి జిల్లా నాయకులు పార్థసారది డాక్టర్ వినిషా రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

---

## జనం కోసమే జగన్..!

- దౌల్తాపురం,నంచర్ల గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం
- దౌల్తాపురంలో సచివాలయాన్ని ప్రారంభించిన కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు



**చిప్పగిరి,జనవరి 24,ప్రభాతవార్త** జనం కోసమే జగన్ ప్రభుత్వం ఉంటుందని,ప్రజల అభివృద్దిని కోరే ఒకే ఒక్క నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దౌల్తాపురం,నంచర్ల గ్రామాల్లో మండల కన్వినర్ గుమ్మనూరు నారాయణ ఆద్వర్యంలో రెండు గ్రామాల సర్పంచ్‌లు లక్ష్మీదేవి,భీమన్నల సమక్షంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట దౌల్తాపురం గ్రామంలో నిర్మాణం పూర్తయి నటువంటి సచివాలయాన్ని మంత్రి జయరాం ప్రారంభించి, సచివాలయ సిబ్బందితో పరిచయాలు చేసుకుని గ్రామంలో జరిగిన అభివృద్ది పనులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. దౌల్తాపురం గ్రామంలో రూ.14కోట్ల74లక్షల నిధులతో అభివృద్ది పనులు తమ ప్రభుత్వం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ కూడా గ్రామానికి ఏ ప్రభుత్వం ఇన్ని నిధులు కేటాయించలేదన్నారు. అనంతరం దౌల్తాపురం గ్రామంలో గడప గడపకు తిరిగి తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ది కార్యక్రమాల గూర్చి ప్రజలకు వివరించారు. తదనంతరం గ్రామంలో నివసిస్తున్న ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో రూ.88,826లు లబ్దిపొందినట్లు మంత్రి జయరాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సతీమణి పద్మావతిని 2024ఎన్నికల్లో తన అమూల్యమైన ఓటును ఎవరికి వేస్తారని అడుగగా ఆమె సమాధానం ఇస్తూ జగనన్నకి వేస్తానని పేర్కొన్నది. మంత్రి జయరాం మాట్లాడుతూ గత 15సం॥లుగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌గా పనిచేస్తున్న,టిడిపి పార్టీని నమ్ముకుని ఉన్నా ఎప్పుడు కూడా ఇటువంటి లబ్ది ఆయన పొందలేదని కేవలం జగనన్న ప్రభుత్వంలోనే ఎలాంటి కుల,మత రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. దౌల్తాపురం గ్రామంలో అప్పుల భాదతో ఆత్మహత్య చేసుకున్న రైతు చిన్న రాయుడు కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ.7లక్షల ఆర్థిక సహాయాన్ని మంత్రి అందచేశారు. అలాగే నంచర్ల గ్రామంలో గడపగడపకు తిరిగి పథకాలు లబ్దిదారులకు ఏవిధంగా అందుతున్నాయో నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు,దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,వైకాపా తాలుక ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,వైస్ ఎంపిపిలు నరసింహులు, సుజాత,చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు, ఎంపిటిసిలు భీమలింగ,సుంకన్న,తహశీల్దార్ లక్ష్మీనారాయణ,ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్ రాజు,ఏపిఓ మాధవ్‌శంకర్,ఏపిఎం నాగార్జున,ఏఓ ఆనంద్,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రామలీల,ఈఓపిఆర్‌డి సంజన్న,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, నాయకులు రంగస్వామి, మల్లికార్జున, ప్రకాష్‌రెడ్డి, రాజన్న,బాలకృష్ణ,చిన్న శేకన్న,పెద్ద శేకన్న, శ్రీధర్,ధర్మేంద్ర,అజయ్,సూరి,సంగమేశ్వర,నారి,దామోదర,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ అధికారులు,వాలంటరీలు పాల్గొన్నారు.

---

## మరో బాసర కొలను భారతి క్షేత్రం..!

: 26న వసంత పంచమి



**కొత్తపల్లి,జనవరి 24,ప్రభాతవార్త:** దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ఎత్తైన కొండల మధ్య చారుగోసిని నది ఒడ్డున సరస్వతిదేవి కొలువయ్యారు.చారుగోసిని నది ఏడాది పొడువునా అక్కడ ప్రవహిస్తూ ఉండడం విశేషం. అమ్మవారు స్వయంభువుగా పుస్తకదా రిని రూపంలో దర్శనమిస్తు న్నారు. 11వ శతాబ్దానికి చెందిన మల్ల భూపతి అనే చాణక్యరాజు నిర్మించినట్టు శిలా శాసనాలను బట్టి తెలుస్తుంది. చదువుల తల్లి సరస్వతి దేవి అమ్మవారి పుట్టిన రోజున వసంత పంచమి జరుపు కోవడం ఆనవాయితీ. సరస్వతిదేవిని వేదమాతగా, భారతి, నాగేశ్వరి, శారదగా మన పూర్వీకులు వివరిస్తారు. ఇంతటి సర్వశక్తిమయమైన కొలను భారతి అమ్మవారిని నేల స్వరూపిణిగా బావిస్తారు. కొలను భారతి క్షేత్రంలో విద్యాభ్యాసం వసంత పంచమి రోజున ఘనంగా నిర్వహిస్తారు. రాష్ట్రంలో ఏకైక సరస్వతి క్షేత్రం కొలను బారతి అతిపురాతనమైన ఆలయం. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో ఏకైక సరస్వతీ క్షేత్రము. క్షేత్ర పాశత్వము, ఆధ్యాత్మికత విశిష్ట చరిత్రలను బట్టి బాసర సరస్వతి దేవస్థానం కన్నా పురాతన దేవాలయంగా చరిత్రకారులు భావిస్తారు. సప్త శివాలయాలు ఆలయ ఆవరణంలో సప్త శివాలయాలు ప్రత్యేక ఆకర్షణ. ఈ శివాలయాల్లో ఒకటి తూర్పు ముఖంగాను, ఉత్తరవైపు మూడు ఆలయాలు దక్షణం వైపు మరో మూడు ఆలయాలు ఉన్నాయి. ఆ ఆలయాలకు ఒకే ధ్వజ స్థంభం ఉండడం విశేషం.



# రేషన్ బియ్యం తింటున్న పందికొక్కులు

కర్నూలు, జనవరి 24, ప్రభాతవార్త : సర్కారు పేదలకు అందించే సబ్సిడీ బియ్యం తినే పందికొక్కులు సమాజంలో దర్జాగా తిరుగుతున్నాయి. అందులో కొందరు బడా వ్యాపారుల ముసుగులో ఖద్దరు బట్టలు వేసుకుంటే... మరికొందరు కాకి బట్టలు వేసుకున్నారు... ఇంకొందరు అధికారులుగా చలామణి అవుతున్నారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు పలు రంగాలకు చెందిన వ్యక్తులు అందినకాడికి దండుకుంటున్నారు. వారి అక్రమ సంపాదన కారణంగా పేదలకు అందాల్సిన బియ్యం పెద్దలకు ఫలహారంగా మారింది. ఈ విషయం ఇప్పుడు మీడియాలో రావడంతో విషయం వెలుగులోకి రాలేదు. ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న వ్యవహారం. పూర్తిగా ఇదే వ్యాపారం చేస్తూ కోట్లకు పడగలెత్తిన డాన్ లాంటి వ్యాపారులు ఉన్నారు. వారి పేర్లు భాస్కర్ రెడ్డి.. చరణ్ అని సివిల్ సప్లై శాఖతో పాటు విజిలెన్స్, పోలీస్ డిపార్ట్మెంట్లలో కొందరు బహాటంగానే చెప్పేస్తున్నారు. మరి వారికి చెక్ పెడితే గాని సబ్సిడీ బియ్యం అక్రమ రవాణా సక్రమ రవాణాగా మారే అవకాశాలు లేవు. పేదల కడుపు నింపాల్సిన బియ్యం బీరు ఫ్యాక్టరీలలో ప్రత్యక్షమవుతుంది. అంతేకాక కొన్ని రైస్ మిల్లులలో మరోసారి పాలిష్ చేసి సన్న బియ్యంలో కల్తీ చేసేందుకు ఉపయోగపడుతుంది. కానీ ఆకలి తీరాల్సిన బడుగు జీవి మాత్రం సర్కారీ రేషన్ బియ్యం సరిగా అందక నానా పాట్లు పడుతున్నాడు. అయితే కొందరు డీలర్లు కార్డుదారులకు సక్రమంగా బియ్యం పంపిణీ చేయకుండా అక్రమార్కులకు అమ్ముకుంటున్నారు. ఇదంతా నడుస్తున్న దందా. ఈ దందాను ఆపేందుకు ఎవరు ప్రయత్నించినా రాజకీయం... రౌడీయిజం రంగంలోకి దిగుతుంది. సదరు అక్రమార్కుల వెనుక నాయకులు ఉన్నారని కొందరు అధికారులు చర్చించుకుంటున్నారు. ఇక చిరుద్యోగులతో పాటు ఇతరులు ఈ దందాను ఆపేందుకు ప్రయత్నిస్తే రౌడీలు రంగంలోకి దిగుతారు. కొన్ని అక్రమ స్టాక్ పాయింట్ల వద్ద రౌడీలు కాపలాగా ఉంటున్నారు. ఆ ప్రాంతాలకు పోలీస్, విజిలెన్స్, మీడియా, సివిల్ సప్లై విభాగాలకు చెందినవారు ఎవరు వెళ్లిన వారిపై దాడి చేసే పరిస్థితులు ఉన్నాయి. అంతగా రౌడీయిజంని అడ్డుపెట్టుకొని రాజకీయాన్ని అండగా పెట్టుకుని అక్రమ దండ చేస్తున్నారు. జిల్లాలో రేషన్ బియ్యాన్ని కిలో ఎనిమిది రూపాయల నుంచి పది రూపాయల చొప్పున ధర పెట్టి కొంటున్నారు. ఆ బియ్యాన్ని ఇటు తెలంగాణ వైపు అటు కర్ణాటక వైపు తరలిస్తున్నారు అన్న విషయం బహిరంగ రహస్యం. తెలంగాణ శివారులలో రైస్ మిల్లు ఎక్కడుంది. అక్కడికి సబ్సిడీ బియ్యం ఏ సమయంలో వెళ్తాయి. దాని నిర్వాహకుడు ఎవరు అన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక బెంగుళూరు వైపు బళ్లారి వైపు వెళ్లే అక్రమ రవాణా ఎవరి ఆధ్వర్యంలో నడుస్తుంది దాని నిర్వహణెవరు అన్న విషయాలు బహిరంగ రహస్యం. ఇప్పటివరకు ఎన్నో పర్యాయాలు రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న ప్రతిసారి ఎవరు పంపించారు.. ఎవరు కొంటున్నారు... అనే విషయం విచారణలో తెలిసింది. ఎన్నిసార్లు ఆ వివరాలు తెలిసినా వారిని ఆపే ప్రయత్నం మాత్రం ఎవరు చేయడం లేదు. ఇంకా విశేషమేంటంటే బళ్లారి చౌరస్తా ప్రాంతం కేంద్రంగా సబ్సిడీ బియ్యం రవాణా వాహనాలు తిరుగుతుంటాయి. ముఖ్యంగా తెలంగాణ వైపు వెళ్లే వాహనాలు, బళ్లారి వైపు వెళ్లే వాహనాలు, బెంగుళూరు వైపు వెళ్లే వాహనాలు బళ్ళారి చౌరస్తా మీదుగా వెళుతూ ఉంటాయి. అంతేగాక కల్లూరు తో పాటు మరికొన్నిచోట్ల సబ్సిడీ బియ్యం స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయం అందరికీ తెలిసిందే. మరో వింత విశేషమేంటంటే కర్నూల్లో స్టాక్ పాయింట్కు బియ్యం తదితరాలు రాకుండానే అక్రమ మార్గం పడుతున్నాయని చర్చ జరుగుతోంది. ఇక విజిలెన్స్ దాడుల విషయంలోలా శాఖ స్టేట్ బాస్ శంకభ్రత్రబాగ్చీ అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఇతర జిల్లాలతో పోల్చితే కర్నూలు జిల్లాలో రేషన్ బియ్యం పట్టుకోవడం తక్కువ అన్న కోణంలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్ అధికారులకు స్థానిక నేతలు అడ్డుపడుతుండటంతో వారు దాడులు తగ్గించినట్లు చర్చ జరుగుతోంది.

అక్రమ రవాణాపై పోలీసులు నిఘా పెట్టడం లేదా... లేక సమాచారం ఉన్నా స్పందించడం లేదా... అదీకాక వ్యాపారులతో మాట్లాడుతున్నారా.. ఆమ్యాన్యాలు మాట్లాడుకున్నారా అనే విషయాలపై బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీస్ శాఖ ఈ విషయంలో ఎందుకు నిదానంగా వ్యవహరిస్తుంది అన్న ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. జిల్లా పోలీసు యంత్రాంగంలో పనిచేస్తున్న చాలామంది అధికారులకు రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే పాల్గొనే వారి వివరాలు తెలుసన్న చర్చ జరుగుతోంది. స్టోర్ డీలర్ మొదలు... వాహన యజమాని... సరఫరా చేసే బడా వ్యాపారి.... స్టాక్ పాయింట్ల నిర్వాహకుడు.... కొనుక్కునే వ్యాపారి ఎవరు... అన్న విషయం చాలా స్పష్టంగా తెలుసే అవకాశం ఉంది. ఒక్కసారి ఒకే ఒక్కసారి పోలీసు యంత్రాంగం విరుచుకుపడి సబ్సిడీ బియ్యం రాకెట్ను ఎక్కడికక్కడ బ్రేక్ చేస్తే తిరిగి కోలుకొని సబ్సిడీ రైస్ అమ్ముకునే వ్యాపారం ప్రారంభం కావడానికి సంవత్సరకాలం పైనే పడుతుంది. అంటే పోలీసులు ఒక్కసారి చిత్తశుద్ధితో బ్రేక్ చేస్తే ఒక సంవత్సర కాలం పేదల బియ్యం పేదలకు అందుతుంది. ఇక సివిల్ సప్లై అధికారులు దాడులు చేస్తున్నాం పోలీసుల సహకరించట్లేదు అంటూ రకరకాల కథలు చెప్పే బదులు... ఇంటిదగ్గర నిఘా పెట్టి వ్యవహారాన్ని చక్కదిద్దుకోవాలి. అంతేగాక కొందరు అధికారులకు స్టోర్ డీలర్ల నుంచి అక్రమ రవాణా వ్యాపారుల నుంచి మామూళ్లు అందుతున్నాయని విమర్శల నుంచి బయట పడాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సమన్వయంతో ఏకకాల దాడులతో రేషన్ బియ్యం దందాను బ్రేక్ చేయడంతో పాటు నిందితులపై బలమైన సెక్షన్లతో కేసులు పెట్టి నెలల పాటు బెయిల్ రాకుండా కట్టడి చేస్తే సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉందని స్టోర్ డీలర్లకు చర్చించుకుంటున్నారు. వారి ఆస్తులను సైతం ప్రభుత్వం సీజ్ చేయాలని అంటున్నారు.

## టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

- తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ

ఆదోని,జనవరి 24,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దామని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. గతంలో టిడిపి పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని పార్టీ మరువదని అందుకోసమే ప్రతిఒక్కరికి పార్టీ ఆహ్వానం పలుకుతుందని కృష్ణమ్మ అన్నారు. అందులో భాగంగానే మంగళవారం పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకుడు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాయలసీమ అధ్యక్షుడు మద్దికెర రామకృష్ణను కృష్ణమ్మతో పాటు తెదేపా సీనియర్ నాయకులు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. స్పందించిన రామకృష్ణ టిడిపి నాయకులు చెప్పిన వెంటనే పార్టీ కోసం పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు అంటే టిడిపి..టిడిపి అంటే కార్యకర్తలు అన్నారు. ఐకమత్యంతో పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరు ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. అనంతరం మాజీ మార్కెట్యార్డు చైర్మన్లు దేవేంద్రప్ప, మదిరె భాస్కర్రెడ్డి,బసాపురం రామస్వామి,తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డెమాన్ గోపాల్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు,కార్యకర్తలు,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,నారాయణపురం షేక్షావలి,బిటి శ్రీనివాసులు,గిరిధర్,శివయ్య స్వామి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లార్తి గ్రామ అభివృద్ధి కొరకు ప్రతిఒక్కరు సహకరించాలి

హొళగుంద,జనవరి 24,ప్రభాతవార్త : ఎల్లార్తి గ్రామ అభివృద్ధి కొరకు ప్రతిఒక్కరు సహకరించాలని గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలోని సచివాలయంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి అధ్యక్షతన వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి మాట్లాడుతూ గ్రామంలోని ఇంటి పన్నులు వసూలు, సులభ్ కాంప్లెక్స్,టోల్గేట్ వేలంపాట వేయాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తుండడంతో గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండ కొత్త పైప్లైన్ వేసి తాగునీటి సమస ్య తలెత్తకుండ చూస్తామన్నారు. ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీ,వార్డు సభ్యులు పద్మావతి,మల్లయ్య, అగినమ్మ, మాలమ్మ,సాహెరభాను తదితరులున్నారు.

## 'ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు'

కొలిమిగుండ్ల, జనవరి 24, ప్రభాతవార్త : రైతులకు విక్రయించే ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు చేపడతామని అళ్లగడ్డ సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ రామ్మోహన్రెడ్డి పెర్కొన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయినిపేట గ్రామంలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి పవన్కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యాపారులను హెచ్చరించారు. రైతులందరూ పంటనమోదుతో పాటు ఈకెవైసీ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.

## 'బాలికా దినోత్సవం సందర్భంగా ర్యాలీ ..'

కొలిమిగుండ్ల, జనవరి 24, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీవాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఉన్నత పాఠశాల నుండి ఆర్టిసి బస్టాండు వరకు బేటీ బచావో .. బేటీ పడావో .. అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పద్మావతి, అనిత, రేణుక, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## నంబి నరసింహాయ్య చిరస్మరనీయుడు

కోవెలకుంట్ల, జనవరి 24,ప్రభాతవార్త : ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర అద్యక్షులు నంబి నరసింహయ్య చిరస్మరనీయుడని అఖిలబారత కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు బాలయ్య అన్నారు. నంబి నరసింహయ్య గత రెండు రోజులు క్రితము మృతి చెందడముతో అయనకు స్థానికి కొండారెడ్డి గ్రందాలయంమంగళవారముఎ నివాల్లు అర్పించారు. కూలీల కోసి నిత్యము శ్రమించి నరసింహయ్య చిరస్మనరనీయుడని వారు కొనియాడారు. ఈకార ్యక్రమంలో సుబ్బారెడ్డి రాంపుల్లయ్య, సుబ ్బరాయుడు,మైనార్టి నాయకులు భాషా, పాతకులు పాల్గొన్నారు.

## ఆధార్ లింక్ను ఈ నెల చివరిలోగా పూర్తి చేయాలి

హొళగుంద,జనవరి 24,ప్రభాతవార్త : 6బి ఓటరు కార్డుకు ఆధార్ కార్డు లింక్ ఈ నెల చివరిలోగా పూర్తి చేయాలని తహశీల్దార్ హుసేన్ సాబ్ బిఎల్ఓలకు సూచించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. జనవరి 25న జరిగే 13వ జాతీయ ఓటరు దినోత ్సవం ప్రాముఖ్యం గురించి బిఎల్ఓలకు సలహాలు,సూచనలు అందించారు. ఓటు వజ్రాయుధం అని యువతీ,యువకులు ఓటరు కార్డుకు నమోదు చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరు తమ బాధ్యతగా ఓటు వేసి సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఓటుకు నోటు ప్రజాస్వామ్యానికి చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దినోజ్కుమారన్,విఆర్ఓ రోజా,బిఎల్ఓలు పాల్గొన్నారు.

## కులమత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

నంద్యాల రూరల్, జనవరి 24, ప్రభాతవార్తః కులమత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్రెడ్డి పేర్కొన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్రెడ్డికి ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తపల్లెలో 80వ రోజు గడప గడపకు మనప్రభుత ్వ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. గతంలో సంక్షేమ పథకాలు తెలుగుదేశం కార్యకర్తలకుమాత్రమే అందేవని ఇప్పుడు అర్హులైన ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామిలలో భాగంగా పథకాలను ఇంటివద్దకే తీసుకురావడంతో ప్రజలు సంతోషిస్తున్నారని మళ్లీ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారు. ఈకార్య క్రమంలో మార్కెట్యార్డు చైర్మన్ మహేశ్వర్రెడ్డి, ఎంపిటిసి బొజ్జా హరినాథ్రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వైకాపా నాయకులు నరేంద్రారెడ్డి, శరత్రెడ్డి, బాలవెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బసవేశ్వర్రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఆదాయానికి ప్రాధాన్యత

కర్నూలు మున్సిపల్, జనవరి 24, ప్రభాతవార్తః నగర అభివృద్ధికి సంస్థ ఆదాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ రామయ్య అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం మంగళవారం జరిగింది. ఈసందర్భంగా పలు తీర్మాణాలు అమోదించారు. నగర పాలక సంస్థ ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరచడానికి స్వాతాహాగా పె ట్రోల్, డిజిల్పంపు అవుట్లెట్ ఏర్పాటు, ప్రాడక్ట్ కార్పొరేషన్ పెట్టుబడి సహకారంతో సొంతంగా అవుట్లెట్ ఏర్పాటుకు అమోదం, నగర పాలకసంస్థలో పనిచేస్తున నాల్గవతరగతి ఉద్యోగులకు దుస్తులు, చెప్పులు పంపిణి చేయడానికి రూ.20.60 లక్షలకు అమోదం తెలిపారు. నీటిశుద్ధి కేం ద్రం పైపులైన్ ప్రహరీగోడ,రోడ్ల నిర్మాణానికి రూ.1.30 కోట్లు కేటాయించారు. అశోక్నగర్ హెడ్వాటర్ వర్కు క్లోరినేషన్ మరియు సెన్సార్కొరకు 30.50 లక్షల మంజూరుతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అమోదం తెలిపారు. ఈసమావేశంలో కమిషనర్ భార్గవ్తేజ, అదనపు కమిషనరు రామలింగేశ్వర్, ఉప కమిషనరు రమాదేవి, కార్యదర్శి లావణ్య, ఇన్చార్జీ ఎస్ఇ శేషసాయి, ఎంహెచ్ఓ విశేశ్వర్రెడ్డి, సిటిప్లానర్ ప్రదీప్కుమార్, మేనేజరు చిన్నరాముడు, అకౌంట్స్ అఫీసరు ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంటు రాజేశ్వర్రావు, హరీష్చౌదరి, పుల్లమ్మ, సానా శ్రీనివాసులు,వైజ అరుణ,రాజేశ్వర్రెడ్డి, మల్లికాబేగం తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తికావాలి

నంద్యాల, జనవరి 24, ప్రభాతవార్తః జగనన్న లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాల వేగాన్ని పెంచి నిర్ధేశించిన లక్ష్యాన్ని ఉగాది నాటికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ హౌసింగ్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లను అదేశించారు. కలెక్టరేట్లోని వైయస్ఆర్ సెంటినరీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణంలో నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాన్ని చేరుకోవాలని హౌసింగ్ అధికారులను అదేశించారు. జిల్లా వ్యాప్తంగా 10 వేలకు పైగా ఇళ్ల పూర్తిచేయాలన్న లక్ష్యంతో ఇప్పటివరకు కేవలం 950 గృహాలు మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన గృహాలను పూర్తిచేసేందుకు అధికారులు ప్రత్యే ్యక శ్రద్ధ తీసుకోవాలని అదేశించారు. ఇళ్ళనిర్మాణాలు పూర్తి అయిన వాటికి సంబంధిత బిల్లులు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కింద కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు క్లస్టర్ వారిగా కృషిచేయాలని ఎంపిడిఓలను అదేశించారు. 6వ విడత జగనన్నతోడు గుర్తించిన లబ్దిదారులకు బ్యాంకుల్లో రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శేషుబాబు, డిఆర్డిఎ పిడి శ్రీధర్రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ఎంపిడిఓలు, హౌసింగ్ డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

## మంచి పాలన అందించడంలో వైకాపా విఫలం

- కేంద్ర మ ంత్రి దేవుసిన్హ్ చౌహాన్

కోడుమూరు రూరల్,జనవరి 24, ప్రభాతవార్త ః రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం మంచి పాలన అందించడంలో విఫలమైందని కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ అన్నారు. మంగళవారం స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో బిజెపి బూత్ కమీటీల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి హజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు వినియోగించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఆర్థికాభారం పెరిగిపోతుందని, తద్వారా ఉదో ్యగులకు జీతాలు ప్రతి నెల 1వ తేదిన ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడడం విచారకరమన్నారు. వాలెంటీర్లకు ప్రభుత్వం నిధులు ఇస్తున్నారని, ఇతర పార్టీలను అణచి వేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వాలెంటీర్లను వాడుకుంటున్నారని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక్క సీటును గెలువలేదన్నారు. ఈకార ్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామస్వామి,జిల్లా బిజెపి నాయకులు మీసాల ప్రేమకుమార్, బైరెడ్డి శబరిరెడ్డి,పార్థసారధి,చంద్రమౌళి, ఈరన్న, రాజశేఖర్,మల్లేష్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సినీనటుడు బాలక్రిష్ణ అక్కినేనిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

వెల్దుర్తి,జనవరి24,ప్రభాతవార్త : సినీనటుడు బాలక్రిష్ణ ఇటీవల విడుదలైన తన సినిమా సక్సెస్ మీట్లో అక్కినేనిపై చేసిన వ్యాఖ్యలను అక్కినేని రాయలసీమ యూత్ నాయకులు ఉస్మాన్బాష ఖండించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావును కించపరచేలా బాలక్రిష్ణ మాట్లాడడం సరికాదన్నారు.అక్కినేని కుటుంబానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అక్కినేని అభిమాన సంఘం నాయకులు ఎస్.ఎం.బాష,అలీ,ఉస్మాన్బాష,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అడపిల్లలను చదివిద్దాం - అడపిల్లలను రక్షిద్దాం

కోవెలకుంట్ల,జనవరి 24,ప్రభాతవార్త : అడపిల్లలను చదివిద్దాం వారిని రక్షించుకుందామని ఐసిడియస్ సూపరవైజరు శాంత పిలుపు నిచ్చారు. జాతీయ బాలికల దినోత్సవమును పురస్కరించుకుని మంగళవారము మండల కేంద్రమైన సంజామలల్లోకస్తూరిబా పాఠశాల విద్యార్థినీలతో ర్యాలీ చేయించి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భముగా సూపరువైజరు శాంత మాట్లాడుతూ నేటి సమాజములో ఇంకా మూడాచారాలు సమిసి పోలేదని కంప్యుటరు క్లాంలో కూడా అడపిల్లలను వంట ఇంటికే పరిమితము చేయాలని నేటికి గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రుడులు అలోచిస్తున్నారని అలాగే కాకుండా అడపిల్ల అబల కాదు అగ్గి పుల్లా అనే రీతిలో వారిని పెంచాలని అడిపిల్లలపై జరుతున్న అన్యాయాలను అరికట్టుదాయని అమె పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో కస్తూరిబా పాఠశాలు ప్రిన్సుపాల్ శ్రీలేఖ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిట్ ఆఫీసర్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ.

కర్నూలు, జనవరి 24, ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు మంగళవారం సాయంత్రం ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిట్ ఆఫీసర్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ , క్యాలెండర్ ఆవిష్కరించారు. జిల్లా ప్రెసిడెంట్ మధుసూదన్ మరియు జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు కోశాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ శివరాముడు జిల్లా గౌరవ సలహాదారు రాజశేఖర్ మరియు నాగరాజు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## 'అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు'

అంకిరెడ్డిపల్లె(కొలిమిగుండ్ల), జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని ప్రముఖ సిమెంట్ ఉత్పత్తి కంపనీ అల్ట్రాటెక్ వారి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసర చన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అల్ట్రాటెక్ ప్రతినిదులు ప్రత్యేక బహుమతులు అందజేశారు. కంపనీ సామాజిక బాధ్యతలో బాగంగా విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బాలసుబ్బారెడ్డి, అల్ట్రాటెక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చౌదరీ బహిరంగ చర్చకు సిద్ధమా....

- కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న

ఆదోనిలీగల్, జనవరి24, ప్రభాతవార్త ; కళ్యాణ్దుర్గం నియోజకవర్గంలోటీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఉన్నంత హనుమంతరాయ చౌదరి ఆయన కుమారుడు ఉన్నంత మారుతిచౌదరి ప్రభుత్వ భూములు చుక్కలు భూములు ఆక్రమించిన వందల ఎకరాల భూములు వాస్తవం కాదా.. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీసీ మహిళ మంత్రి శ్రీమతి ఉషాచరణ్శ్రీపై అస్యతపు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని కురువ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, కర్నూలు జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి రంగస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉన్నంత హనుమంతరాయచౌదరి ఆయన కుమారుడు ఉన్నంత మారుతిచౌదరి మీరు మాట్లాడినంత మాత్రాన అబద్ధం నిజం కాదు, నిజం అబద్ధం కాదని అందరికీ తెలుసునని చెప్పారు. అనంతపురం జిల్లాలో టీడీపీ నేతలు కొంతమంది వైఎస్సార్సీపీలో ఉన్న కురువలపైన తప్పుడు స్టేట్మెంట్ల తప్పుడు ఆరోపణలు చేస్తూ కురువలను భ్రష్టు పట్టించేవిధంగా మీ ప్రవర్తన తీరు ఉందన్నారు. దీనికి తగిన మూల్యం వచ్చే ఎన్నికల్లో చెల్లించుకోక తప్పదని, కురువల సత్తా ఏందో చూపిస్తామని, చౌదరి గుర్తించుకో అని సవాల్ విసిరారు. సృజన కంపెనీకి చెందిన సర్వేనంబర్ 225లో 70.40 ఎకరాల భూమి మంత్రి తీసుకున్నట్లు మీ ఎల్లో మీడియా పత్రికల్లో వార్తలు రాస్తే అది ప్రజలు నమ్ముతారని అపోహపడి మీరు ఇలాంటి తప్పుడు రాతలు రాయించడం మానుకోవాలన్నారు. లేకపోతే మీరు రాజకీయాల్లో కనుమరుగవుతారని హెచ్చరించారు. నీతి నిజాయితీకి మారుపేరైన కురువలు రాజకీయాల్లోకి రావడం జీర్ణించుకోలేక ఉన్నతవర్గాల్లో చౌదరి వర్గం మాపై కక్ష్య కట్టి తప్పుడు వీడియోలు తప్పుడు వార్తలు సృష్టించడం సబబు కాదన్నారు. ప్రభుత్వ భూములు, చుక్కల భూములు మీ కుటుంబ సభ్యులు అక్రమంగా ఆక్రమించకపోతే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు.

## జర్నలిస్టుల రైల్వే పాస్లపై రాయితీ పునరుద్ధరించాలి

కర్నూలు విద్య, జనవరి 24, ప్రభాతవార్తః జర్నలిస్టులకు రైల్వేపాసులపై ఇస్తున్న రాయితీని పునరుద్దరించాని కేంద్ర ఐటిశాఖ మంత్రి దేవాన్స్చౌహాన్కు మాజీ రాజ్యసభ్యులు టిజి వెంకటేష్లకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యులు మంగళవారం స్థానిక అతిథి గృహంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నగర అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, నాగేంద్రలు మాట్లాడుతూ కరోనా సమయంలో వర్కింగ్ జర్నలిస్టులకు రైలే ్వపాసులపై ఉన్నరాయితీని తొలగించడం జరిగిందన్నారు. జర్నలిస్టులు వృత్తిపరంగా సమాచార సేకరణకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని తొలగించిన రాయితీని వెంటనే పునరుద్దరించాలని కోరారు. ఇప్పటికే కోవిడ్ వంటి భయంకర పరిస్థితుల్లో జర్నలిస్టులు పనిచేశారని అనేక మంది జర్నలిస్టులు మృత్యువాత పడ్డా రని తెలిపారు. జర్నలిస్టులను అదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కనీసం రైలు ప్రయాణాలోనైనా రాయితీని అమలుచేసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈవిష యంపై కేంద్రమంత్రి స్పందించి తగు న్యాయంచేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచా ్చరు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు విద్యాసాగర్, నాయకులు వినయ్కుమార్, చంద్రమోహన్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

దేవనకొండ,జనవరి 24,ప్రభాతవార్త : ఆటోడ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై ఎస్ఐ భూపాలుడు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని కరివేముల గ్రామంలో ఆటో డ్రైవర్లు మరియు మోటార్ సైకిల్ వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భూపాలుడు మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్,వాహనదారుడు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు.

## ఈద్గా నిర్మాణానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం

మంత్రాలయం,జనవరి 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నూతన ఈద్గా నిర్మాణానికి వైసిపి సీనియర్ నాయకులు,ఎమ్మిగనూరుఆర్టిసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వై.సీతారామిరెడ్డి మంగళవారం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.రాంపురంలోని తమ స్వగృహంలో ముస్లిం సోదరులకు ఈ నగదును అందజేశారు.ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ నగదును అందజేసినట్లు చెప్పారు.ఎన్నికల సమయంలో ఎంఎల్ఏ ఇచ్చిన హామీ మేరకు ముస్లిం సోదరులకు ఈ నగదును అందజేసి ఇచ్చిన హామీని నెరవేర్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మైత్రి జగన్నాథ్,గురుమీటి భీంరెడ్డి,కడబూరు అజీజ్ ఖాజా,ఎండి ఫరూక్,ఎం.అజీజ్, ఆలంభాష,గౌస్,ఆఫీసాబ్,ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

ఆలూరు,జనవరి 24,ప్రభాతవార్త : అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు తాలుక నాయకులు నారాయణస్వామి అన్నారు. మంగళవారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ సర్కిల్లో అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఫేస్ యాప్ను వెంటనే రద్దు చేయాలని,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం మెనూచార్జీలు పెంచాలని,హెల్పర్స్,ప్రమోషన్లకు వయోపరిమితి 50సం॥లకు పెంచాలని,కోర్టు తీర్పు మేరకు గ్రాడ్యువిటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిడిపిఓ లలితకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షాకీర్, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ఆలూరు రూరల్,జనవరి 24,ప్రభాతవార్త : వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం మణేకుర్తి గ్రామంలో శ్రీదేవమ్మ అవ్వ పూజా కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా మణేకుర్తి గ్రామ సమీపంలో రాయచూర్కు చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో అటుగా వెళ్తున్న కోట్ల సుజాతమ్మ ఆగి వారికి అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసి పాత్రికేయుల ద్వారా చనిపోయిన వ్యక్తి వివరాలు వారి బంధువులకు చేరవేయడం జరిగింది.

## శ్రీమఠానికి రూ.5 లక్షలు విరాళం

మంత్రాలయం,జనవరి 24,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు రూ.5లక్షలు విరాళం అందించినట్లు మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు బెంగళూరు పట్టణానికి చెందిన త్రిశూల్ బిల్డ్ టెక్ అండ్ ఇన్ప్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కె.ప్రకాష్శెట్టి శ్రీమఠంలోని గో-సంరక్షణకు ఈ నగదును విరాళం అందించినట్లు చెప్పారు. శ్రీ రాఘవేంద్రస్వామి ఫల,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## నేడు ఓకారంలో బహిరంగ వేలాలు

బండిఆత్మకూరు, జనవరి 24, ప్రభాతవార్తః మడలంలోని ఓంకార క్షేత్రంలో వెలిసివున్న శ్రీఓంకారసిద్దేశ్వరస్వామి దేవస్థానం దగ్గర టెంకాయలు, అరిటిపండ్లు, దీపారాధన కిట్టు, అభిషేకం వస్తువులు అమ్ముకోవడానికి నేడు ఉదయం 11 గంటలకు బహిరంగ వేలాలు నిర్వహింస్తున్నట్లు కార్యనిర్వాహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు. పాటదారుడు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని పాట పూర్తి అయిన వెంటనే హెచ్చుపాటదారుడు వేలం మొత్తం చెల్లించి రసీదు తీసుకోవాలని మిగతా డిపాజిట్దారులకు వాపస్ ఇవ్వబడతాయి. సదరు వేలం 13+-02-2023 నుంచి 2024 మహాశివరాత్రి ప్రారంభం వరకు ముందు ఐదు రోజుల వరకు హక్కు కలిగి వుంటారని తెలిపారు. జిఓనం.426 రెవిన్యూ ఎండోమెంటు ప్రకారం హిందుమతస్థులు తప ్ప అన్యమతస్థులు బహిరంగవేలంలో పాల్గొనరాదని ఆలయ కార్యనిర్వాహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు.

## క్రీడాకారునికి క్రీడాభిమాని ఆర్థిక సహాయం

ఆత్మకూరు,జనవరి 24,ప్రభాతవార్త: శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్టుబాల్ పోటీలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడు ఎన్.రవి అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి సాఫ్టబాల్ పోటీకి ఎంపిక అయ్యాడు. అయితే అక్కడి వెళ్ళి ఆడేందుకు ఆర్థిక సమస్యతో ఇబ్బంది పడుతుండగా దీనిని గమనించిన ఆత్మకూరుకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి జనాబ్ ఆకుల సలాంభాష ముందుకు వచ్చి క్రీడాకారుడికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి తన క్రీడాభిమానాన్ని చాటుకోవడంతో పలువురు అభినంధించారు.

## నేతాజీ సుభాష్చంద్రబోష్ అవశ్య విద్యాలయంలో బాలికా దినోత్సవం

నంద్యాల హాస్పటల్, జనవరి 24, ప్రభాతవార్తః నందమూరినగర్లో నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్చంద్రబోష్ అవశ్యవిద్యాలయం నందు జాతీయ బాలిక దినోత ్సవాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 0 నుంచి 18 సంవత ్సరాలలోపు ఉన్న బాలికలు వారికి రక్షణ, సంరక్షణ భాగమైన నేటి బాలికలే రేపటి మహిళలుగా ఉన్నతస్థాయిలో ఉండాలని నిర్వాహకులు తెలిపారు. బాలిక చదువు దేశానికి వెలుగు ఈరోజుల్లో బాలికలు అంతరించిపోకుండా ఉండేందుకు ప్రతిఒక్కరు వారిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని బాలికలు మంచి చదువుతో పాటు మంచినైపుణ్యం కలిగి ఉండాలని కోరారు. కార్య క్రమంలో స్టార్సొసైటి అధ్యక్షురాలు వై రాజేశ్వరమ్మ, సెక్రెటరీ జి సుబ్బరాయుడు, హాస్టల్ వార్డన్ నాగలక్ష్మీ, జ్యోతి, లక్ష్మీదేవి,ఎన్ఐపి రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

బేతంచెర్ల,జనవరి24,ప్రభాతవార్త: పట్టణ శివార్లలోని కర్నూలు రహదారిలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు శ్రీ షిరిడి సాయి కృపదాం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.బాబాకు వేకువజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు నిజపాద దర్శనం కల్పించడం జరిగింది.బాబా వారి తులాభారం నిర్వహించారు.ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు బాబాను దర్శించుకున్నారు. భక్తులకు నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో కృపదాం కమిటీ ప్రతినిధులు బాబుల్రెడ్డి,గుండా గోపాల్,లక్ష్మినారాయణ, వీరభద్రారెడ్డి,పలువురు పట్టణ ప్రముఖులు,బాబా భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తే చర్యలు

కర్నూలు, జనవరి 24, ప్రభాతవార్త : ఆరోగ్య శ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేసి వైద్యం చేస్తున్నారనే ఫిర్యాదులు ఏ ఒక్క ఆసుపత్రి మీద వచ్చినా సహించే ప్రసక్తే లేదని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత ఆస్పత్రుల యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్యశ్రీ అమలుపై సంబంధిత వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు.. అయినప్పటికీ కూడ జిల్లాలో ఉన్న 9 ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు రావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆస్పత్రి యాజమాన్యాల పట్ల అసహనం వ్యక్తం చేశారు...ఇలాంటి ఫిర్యాదులు రావడం వల్ల అంతిమంగా ప్రబుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా డబ్బు వసూలు చేసిన 9 ఆస్పత్రుల వాళ్ళు రిఫండ్ చేసినప్పటికీ కూడ రెండు సార్లు పెనాల్టీ వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రాంజీ నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ రఘు, ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు పాల్గొన్నారు.

## ఎరువుల గోదాముల్లో తనిఖీలు

నంద్యాల విద్య, జనవరి 24, ప్రభాతవార్తః నంద్యాల పట్టణంలోని పలు ఎరువుల గోదాములను జాయింట్ కలెక్టరు టి నిశాంతి మంగళవారం అకస్మికంగా తనిఖీచేశారు. నాలుగు బృందాలుగా అధికారులు పట్టణ పరిధిలోని ఎరువుల గోదాములను తనిఖీచేసి రికార్డులు పరిశీలించి దుకాణ యజమానులకు హెచ్చరికలు జారీచేశారు. ఎరువుల కొరత సృష్టిస్తే అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జేసి హెచ్చరించారు. తనిఖీల్లో జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఫేస్ యాప్ రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



**నందికొట్కూరు,జనవరి 24,ప్రభాతవార్త:** అంగన్వాడీలకు ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, అలాగే కనీస వేతనం అమలు చేయాలని కోరుతు అంగన్వాడీ కార్యకర్తలు సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో ఐ.సి.డి.యస్.కార్యాలయం వద్ద ధర్నా చేసి సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.బాస్కర్‌రెడ్డి, ప్రాజెక్టు కార్యదర్శి శివలక్ష్మి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం వై.యస్.ఆర్.సంపూర్ణ పోషణ పథకాన్ని అమలు చేస్తున్న మెను తగిన విధంగా మెనూ చార్జీలు సరుకుల క్వాంటిటీ పెంచలేదన్నారు. ఇప్పటికి పౌష్టికాహారంలో ఇచ్చే మెనునిమిత్తం ఒక్కొక్కపిల్లవాడికి కేవలం 5గ్రాముల నూనె, 15గ్రాములు నాసిరకపు కందిపప్పు ఇస్తున్నారని, ప్రాజెక్టుల్లో గత రెండు నెలల నుండి అయిల్, కందిపప్పు ఇవ్వలేదన్నారు. రాజకీయ వేదింపులు ఆపాలని అలాగే నూతనంగా ప్రవేశ పెడుతున్న ఫేస్ యాప్ నిర్ణయాన్ని వెంటనే నిలపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షురాలు ఆర్.జయ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృషిధ్భి, సుబ్బలక్ష్మి, లక్ష్మీప్రసన్న, జయమ్మ తదితరులు పాల్గన్నారు.

# వేరుశనగ పంటలో రైతులు మెళకువలు పాటించాలి - ఏడిఏ మహమ్మద్ ఖాద్రి



**సుంకేశ్వరి(మంత్రాలయం),జనవరి 24,ప్రభాతవార్త:** మండలంలో వేరుశనగ పంట సాగుచేసిన రైతులు అధికారులు తెలియజేసే మెళకువలు పాటించాలని ఏడిఏ మహమ్మద్ ఖాద్రి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర వ్హహించారు.ఈ సందర్భంగా ఏడిఏమాట్లాడుతూ వేరుశనగ పంటలో సోకిన లద్దెపురుగు పంటను నష్టపరిచే లక్షణాలను,నివారణ చర్యలను రైతులకు వివరించారు.రైతులను ఐదు గ్రూపులుగా విభజించి పలు అంశాలపై చర్చించారు.అనంతరం మండలంలోని మాధవరం,రచ్చుమర్రి గ్రామల్లోని రైతుభరోసా కేంద్రాలను సందర్శించారు.రచ్చుమర్రి గ్రామంలో రైతులకు మ్యాగజైన్ స్‌ను రైతులకు అందజేశారు.ఎరువుల అమ్మకాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఓ జీరా గణేష్,ఏఈఓ నరసింహుడు,విఏఏలు సునీత,సువర్ణ,మధుకర్,లలిత,ఎంపిఈఓ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# పీఠాధిపతిపై చర్యలు తీసుకోవాలి



**మంత్రాలయం,జనవరి 24,ప్రభాతవార్త:**మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిసిపిఐ జిల్లా కార్యదర్శి భాస్కర్ యాదవ్ సబ్ కలెక్టర్‌ను కోరారు.సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయంలోని నదీతీరంలో ఉన్న సర్వే నంబర్ 1లో మంచాలమ్మ గుడి సమీపంలో నిరుపేదలు చాలా రోజులుగా దుకాణాలు పెట్టుకొని జీవిస్తున్నట్లు చెప్పారు.అయితే ప్రస్తుత పీఠాధిపతి చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తూ దుకాణాలపై డబ్బులు డిమాండ్ చేస్తూ అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వని పక్షంలో దుకాణాలు తొలగించాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ స్థలంలో ప్రైవేట్ స్వామీజి పెత్తనం ఏంటని నిలదీశారు.ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించే హక్కు స్వామీజీకి లేదని వెల్లడించారు.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులుస్పందించి పీఠాధిపతిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లక్ష్మణ్ణ నాయక్,వీరేష్,ఏఐటియుసి నాయకులు,రాజు.నారాయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు సకాలంలో చేయండి : సర్పంచ్ సుహాసిని

**మద్దికెర,జనవరి 24,ప్రభాతవార్త :** ప్రభుత్వ సేవలు సకాలంలో చేయాలని సర్పంచ్ సుహాసిని అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం-3,4 వాలంటరీలందరికి సచివాయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సర్పంచ్ బండారు సుహాసిని అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరువ చేసి,ప్రజలకు ఉపయోగకరంగా వాలంటరీలు పనులు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నెల నెలా ఇచ్చే గౌరవ వేతనంతో పాటు,ఏడాదికి ఒకసారి ప్రతి వాలంటరీకి అదనంగా మరో రూ.10వేలు సేవామిత్ర పేరుతో ఇస్తోందని తెలిపారు. దీనికి తోడుగా మద్దికెర గ్రామ పంచాయతీ తరపున ప్రజలకు అత్యంత ఓపికతో సేవలందించి,గ్రామపంచాయతీ చేపట్టు పనులకు చేదోడువాదోడుగా నిలిచి సేవలందించిన వాలంటరీలకు సచివాలయంకు ఒక్క వాలంటరీ చొప్పున జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్-24న ప్రోత్సాహక బహుమతి రూ.5వేలు ప్రకటించారన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శ్రీహరి,సచివాలయ కార్యదర్శులు అనూష,రాధ,కరుణ,పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు,వైసిపి నాయకులు ముజ్జుర్ రామాంజనేయులు పాల్గొనా న్నరు.

# చదువులో రాణిస్తే దేనినైన సాధించవచ్చు

**నందికొట్కూరు,జనవరి 24,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థినీ చదువులో బాగా రాణిస్తే దేనినైన సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని ఐ.సి.డి.యస్. సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ అన్నారు. మంగళవారం స్తానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతు బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రధానంగా బాల్య వివాహాలను నివారించాలని, సమస్యలు ఉత ్పన్నమయినపుడు మంచిగా ఆలోచించి సరి అయిన నిర్ణయలు తీసుకోవాలని, ఆకతాయిల ప్రలోభాలకు దూరంగ ఉండాలని, సమాజం పట్ల అవగాహనకు చదువు ఎంతో అవసరమని ఆమె తెలిపారు. అలాగే ఆపద సమయంలో 108కి ఫోన్ చేస్తే సంభంధిత అధికారులు తగు చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణా కార్యదర్శి భవితరోషన్, ఇందిరాణి, నజిమున్నిషా, ఎ.ఎన్.ఎం.ఆశాజ్యోతి, మెప్మా ఎపిఓ.శాంతకుమారి, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థినీలు



# ఓటు..ప్రజాస్వామ్యాన్ని మోసే బోటు..

- -ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలకం..
- -ఓటుకు నోటుపై అవగాహన అవసరం..
- -నకిలీ ఓటు నిరోధానికి బిఎల్‌ఓలే కీలకం..
- -నేడు 13వ జాతీయ ఓటరు దినోత్సవం..

**కోసిగి, జనవరి 24, ప్రభాతవార్త :** ఓటు అంటే ఏమిటీ..దాని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటీ.. అనే విషయాల పట్ల ఖచ్చితంగా అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం..రాజకీయ పార్టీలు వారి వారి ఆధిపత్యం, అధికారం కోసం ప్రజలను నోటుతో మభ్యపెట్టే ప్రయత్నం చేయడం జరుగుతుంది.. ఇటువంటి చర్యలకు స్వస్తి పలకాలంటే ఖచ్చితంగా అవగాహన అవసరమున్నది.. ఇందులో ముఖ్యంగా పార్టీలు, అవి చేస్తున్న కార్యక్రమాలు, వారిచ్చే హామీలు అనే అంశాలపై గ్రామాల్లో ప్రజలకు తెలిసేలా చేయాలి.. ఎన్నికల సమయంలో పార్టీలు, నాయకులు ఇచ్చే హామీలను నమ్మడానికి, వారి చెప్పేది అర్థం చేసుకోవడానికి అక్షరాస్యత కూడా అవసరం..తద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు అవకాశం ఉంది..ఒకవేళ ఆ నాయకుడు చెప్పిన హామీలను నెరవేర్చక పోతే అతనిని నిలదీసేందుకు కూడా వెనకాడకుండా ఉండాలి..అటువంటి ప్రజా చైతన్యం ఇప్పుడు అవసరం..ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు చాలా ముఖ్యమైంది..ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు మంచి నాయకుడిని ఎన్నుకునే పాశుపతాస్త్ర ్ం..అటువంటి ఓటరు నాడీని పసికట్టి డబ్బుతో ఓటు కొనుకునే పరిస్థితికి స్వస్తి పలికాలి.. అందరు ఓటర్లు చైతన్యవంతమైనప్పుడు ఇటువంటి పరిస్థితిలకు తావుండదు.. ఓటరు కార్డుకు ఆధార్ కార్డును అనుసంధానం ఇప్పుడిప్పుడే మొదలైంది..దీంతో నకిలీ ఓటర్లలను గుర్తించేందుకు బిఎల్‌ఓలే ఇప్పుడు కీలకంగా మారునున్నారు. ఓటు విలువ, దాని ప్రాధాన్యత గుర్తించి ఇంకా సమాజంలో యువతీ, యువకులు తెలుసుకుని ప్రజలకు చైతన్యవంతం చేయాల్సిన పరిస్థితి ఉంది..ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటారు. అంతేకాక 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు ఓటు వేసేందుకు ఓటరు నమోదు చేసుకునేందుకు అన్ని రెవిన్యూ కార్యాలయాల్లో, ప్రతి సచివాలయ కేంద్రాలలో ఈ నమోదు సౌకర్యం ఏర్పాటు చేసారు...ఈ మేరకు జిల్లాల్లో 38 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. ఓటు హక్కుకు సంబందించి ఇప్పుడు జిల్లాలో చేస్తున్న ప్రచారం కంటే విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉంది. ఇప్పుడు కేవలం విద్యార్థులకు పోటీలతో సరిపెడుతున్నారు. అందుకోసం జిల్లా వ్యాప్తంగా జరగాల్సిన ప్రచారం జరగడం లేదు. కేవలం పోటీలతోనే ప్రజల్లో చైతన్యం వచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రచారం జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామ స్థాయిలో జరిగినప్పుడే ఓటరుకు వారి ఓటు హక్కు గురించి తెలుసుకుంటారు. ఇక పోతే ఈ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కలెక్టర్, ఎన్నికల విభాగం అధికారులు విద్యార్థులకు నియోజక వర్గ, జిల్లా స్థాయిలో ఉపన్యాస, వ్యాస రచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. అంతేకాక 25వ తేదిన జరిగే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ప్రశాంస పత్రాలను కూడా అందజేస్తారు. ముఖ్యంగా జాతీయ ఓటరు దినోత్సవం ఈ నెల 25వ తేదిన నిర్వహించేందుకు నియోజకవర్గ, మండల స్థాయిలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబందించి ఇప్పటికే విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా కేంద్రంలో కలెక్టర్ నేతృత్వంలో ర్యాలీ నిర్వహిస్తున్నారు..

# కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష సమావేశం - జిల్లా ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, జనవరి 24, ప్రభాతవార్త:** పోలీస్‌స్టేషన్ల వారిగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు నమోదయిన కేసుల నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి తీరుతెన్నుల పురోగతి సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర భ్ంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ల వారిగా విఐ కేసులు తగ్గించాన్నారు. నిర్ణిత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కారదిశగా తీసుకురావాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైం అగెనెస్టు ఉమెన్, గర్ ్లమిస్సి ంగ్, ప్రాపర్టి కేసులు, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులను పటిష్టంగా పరిశీలించారు. అరెస్టులు, చార్జీషిట్‌లు, సమన్లు, నాన్‌బెయిల్‌బుల్ వారెంట్లు పెండింగ్‌లో వుంచకుండా సత్వరమే పరిష్కారం చేపట్టాలని అదేశించారు. నమోదు అయిన కేసుల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్థులు తప్పించుకునే విలులేకుండా చర్యలు గైకొనాలన్నారు. న్యాయస్థానాల్లో తగిన సాక్షాధారాలను ప్రవేశపెట్టి నేరస్థులకు శిక్షపడేవిధంగా చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పోలీస్‌స్టేషన్‌లో నమోదు అయిన కేసుల వివరాలను సిసిటి, ఎన్ఎస్‌లో పొందపరచాలని తెలిపారు. అయా కేసులను చేధించినప్పుడు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహాదం చేసే పలు సూచనలు, మేలకువలు అధికారులకు సూచించారు. హత్యకేసులు, రేప్‌కేసులపై దర్యాప్తు వేగవంతం పెంచాలన్నారు. హత్య, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్దతుల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అదేశించారు. మహిళా, చిన్నారుల అదృశ్యం కేసులో ఏవిధమైన అలసత్వం చూపకుండా గట్టిచర్యలు తీసుకోవాలన్నారు. తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధతతో పనిచేసి చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్‌లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా చేకింగ్ చేయాలని, చెపా ్పరు. దొంగతనాలు, దోపిడీలు తదితర నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో సిసి కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. సిసి కెమెరాలపై వాటి ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. దొంగలను అరికట్టెందుకు రహదారులపై వాహనాలను చెక్‌చేయడమే కాక ప్రతే ్యక చొరవ చూపాలన్నారు. లారీ అసోసియేషన్‌వారితో సంప్రదించి కంటైనర్ బారీ వాహనాలకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంలో అవగాహన కల్పించాలనన్నారు. అపరచితులు కనబడితో అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వేలిముద్రలను తనిఖీ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. వాహనాల తనిఖీలు చేపట్టినప్పుడు ఎంవి చట్ట ప్రకారం జరిమానాలు విధించాలన్నారు. లోన్‌యాప్‌ల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తు సైబర్ నేరగాళ్ళ బారీనపడకుండా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. మట్కా, పేకాట, అక్రమమద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించాలన్నారు. గట్టి సమాచారంతో అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, మాధక ద్రవ్యాల రవాణా విక్రయించే వారిపై ఎన్‌డిపిఎస్ కేసులు నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో పోలీస్ అధికారులు బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమణ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఆళ్లగడ్డ డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, దిశ డిఎస్పీ మారుతీరావు, సిఐలు ప్రభాకర్‌రెడ్ ్డి, కృష్ణయ్య, నరసింహులు, చంద్రబాబు, జీవన్ గంగాధర్‌బాబు, సుబ్బరాయుడు, సుబ్రమణ ్యం,సుధాకర్‌రెడ్డి, ఎస్ఐలు సిబ్బంది పాలొ ్గన్నారు.

# ఆడపిల్లను రక్షిద్దాం..చదివిద్దాం..!



**తుగ్గలి,జనవరి 24,ప్రభాతవార్త :** ఆడపిల్లను రక్షిద్దాం..బ్రతకనిద్దాం.. చదివిద్దామని సిడిపిఓ సావిత్రిదేవి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాతన గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆ పాఠశాల సిబ్బందితో కలిసి జాతీయ బాలికల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సావిత్రిదేవి మాట్లాడుతూ ఆడపిల్ల ఎదుగుదల రక్షణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఆడపిల్లలు చదువుకుంటే సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆడపిల్ల అంటే ఆటబొమ్మ కాదు..ఒక అద్వితీయ శక్తి..అన్నాడొక రచయిత అని గుర్తుచేసింది. ఆడపిల్లలు చదువుకు దూరం అయ్యే కొద్ది ప్రపంచం పేదరికానికి దగ్గరవుతూనే ఉంటుందన్నారు. మానవజాతి మనుగడకు భవిష్యత్తుకు కేంద్రబిందువు బాలిక అని ఆడపిల్ల పుడితే ఆడపిల్ల కాదు పాడుపిల్లగా అనే అవగాహన నుంచి బయటపడితే మహిళల మీద జరుగుతున్న హింసకు అడ్డుకట్ట పడుతుందని ఆమె అన్నారు. ప్రతి తల్లిదండ్రులు ఆడపిల్ల పట్ల చిన్నచూపు చూడకుండ వారిని మగ పిల్లలతో పాటు ఆడపిల్లలను కూడా సమానంగా చూసి వారిని కూడా ఎదగనివ్వాలని ఆమె కోరారు. నేటితో జాతీయ బాలికల వారోత్సవాలు ముగుస్తాయన్నారు. అనంతరం పలువురు బాలికలకు బహుమతులను అందచేశారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్లు పి సౌభాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, సుమిత్ర,సావిత్రి,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వలసలు వెళ్లకండి ఉపాధి కల్పిస్తాం



**ఆస్పరి,జనవరి 24,ప్రభాతవార్త :** గ్రామాల్లో ఉన్న వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండ ప్రభుత్వం కల్పించే ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ ఆర్డీఓ కృష్ణమోహన్, ఉపాధి హామీ ఏపిడి మల్లీశ్వరిలు కోరారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరి,బిల్లేకల్లు,కారుమంచి,జొహరాపురం గ్రామాల్లో ఉపాది . కూలీలతో కెడిసిసి జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వలసలు వెళితే పిల్లల చదువులు పాడవుతాయని గ్రామంలోనే నుండి ఉపాధి పనులు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు రాముడు,రంగనాథ్,మహానంది,మధురెడ్డిలు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. అలాగే పనుల దగ్గర సౌకర్యాలు కల్పించడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పనిదినాలు పెంచి నిత్యం ఉపాధి కల్పించాలని కోరారు. తాము చేసిన 8వారాల పనులకు వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం చేస్తున్న పనుల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని పాతపద్దతిలోనే పనులు కల్పించాలన్నారు. గతంలో 5మీటర్ల దూరం ఉంటే చార్జీ ఇచ్చే వారని అధికారులకు తెలిపారు. అదే పాత పద్ధతిలో పనులు కల్పించి ఆదుకోవాలన్నారు. స్పందించి ఆర్డీఓ నివేదికలు తయారు చేసి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కృష్ణమోహన్,ఆర్ఐ భీమేష్,ఈఓ రామాంజినేయులు,తెవుల ప్రకాష్, విఆర్ఓ హరి,టిఏలు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

:- తూనికలు మరియు కొలతల డివిజనల్ అధికారి వరప్రసాద్



**చిప్పగిరి,జనవరి 24,ప్రభాతవార్త :** దుకాణదారులు తూనికలు మరియు కొలతలలో ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు మరియు కొలతల డివిజనల్ అధికారి ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని రామదుర్గం,చిప్పగిరి,నగరడోన గ్రామాల్లో దుకాణ దారులు బేకరీ,చికెన్ షాపులలో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేసి ఐదు కేసులను నమోదు చేసినట్లు తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికెన్ షాపులలో రెండు కేసులు, కిరాణ దుకాణాల్లో రెండు కేసులను,బేకరీలో,కూల్ డ్రింక్‌లపైన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలక్ట్రా నిక్ యంత్రాలను వాడకుండా తూకాలలో మోసాలకు పాల్పడుతున్న షా పులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు ముమ్మర తనికీలు చేపడతామని పేర్కొన్నారు.

# చదరంగం పోటీలు ప్రారంభం



**నంద్యాల విద్య, జనవరి 24, ప్రభాతవార్త ః** గణతంత్ర దినోత ్సవాన్ని పురస్కరించుకొని ఆల్ కర్నూలు చెస్ అసోసియేషన్ అధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటో రియంలో చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ఐఎం రాష్ట్ర అధ్య క్షులు డా.రవికృష్ణ, జిల్లా క్రీడాధికారి నరసింహారాజు, కళాశాల ప్రిన్సి పాల్ సుబ్బయ్య, బాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ వాణి ముఖ్య అతిథు లుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా డా.రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో చదరంగం పోటీలు నిర్వహించడం ద్వారా ఈప్రాంత క్రీడాకారులు జాతీయ, రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. అలాగే చదరంగ పోటీలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో నిరంతర సాధన చేయడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లా క్రీడాధికారి నరసింహారాజు మాటా ్లడుతూ క్రీడాకారులు నిరంతరం క్రమశిక్షణతో ఏకాగ్రతతో సాధనచేయడంతో క్రీడల్లో రాణించి పోటీల్లో విజేతలుగా నిలిచే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో ఆంధ్రచెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఇమాం వుశేన్, సుజాత, తదితరులు పాల్గొన్నారు. ఈ చదరంగం పోటీల్లో 200 మందికి పైగా వివిధ కేటగిరిల్లో పాల్గొన్నారు.

# పాముకాటుకు గురై లారీ డ్రైవరు మృతి



**ప్యాపిలి జనవరి24(ప్రభాతవార్త):** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన లారీ డ్రైవరు కిరణ్(28) పాముకాటుకు గురై మంగళవారం చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సోమవారం రాత్రి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేసిందని, అపస్మారక స్థితిలో ఉన్న అతనిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని పేర్కొన్నారు. లారీ డ్రైవర్ కిరణ్ మృతదేహంపై సిఐటియు నాయకులు ఏవి.భాస్కరరెడ్డి, టి.శివరాం, లక్ష్మన్నలు పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి అసరాగా నిలవాల్సిన చిన్న వయస్సులోనే కిరణ్ మృతి చెందటం బాధకరమని ఆవేధన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. గ్రామంలో జరిగిన లారీ డ్రైవరు అంత్యక్రియలలో లారీ యజమాని లక్ష్మినారాయణ, మోటర్ వర్కర్సు యూనియన్ కమిటి సభ్యులు మాధవరం నాగరాజు, కోచ్చెర్వు డ్రైవరు కోట్టాల శ్రీనివాసులు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు తదతరులు పాల్గోన్నారు.

# ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు -ఎమ్మెల్యే ఆర్థర్



**జూపాడు బంగ్లా, జనవరి 24 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ వెలుగులు నిండాయని, ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని 80.బన్నూరు,పోతులపాడు, చాబోలు గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లేట్ అందజేశారు. అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడిక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని వర్గాల ప్రజలకు పథకాలను అందించి సంక్షేమ సారథిగా నిలిచారన్నారు. గత టిటిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలు ఒప ్పుకుంటేనే వచ్చేవని.. ప్రస్తుతం జగనన్న పాలనలో లబ్ధిదారులనే పథకాలు వెతుకుంటూ వస్తున్నాయని వివరించారు. ఇలాంటి సుపరిపాలన దీర్ఘకాలంగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సిఎంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. గడప గడపలో ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, వైఎస్ఆర్ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించారు. ప్రజలు సంక్షేమ పథకాలతో సంత ృప్తికరంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుల్లయ్య యాదవ్,ఎంపిడిఓ మంజులావాణి, సిఐ సుధాకరెడ్డి, ఇంజనీర్లు నాగేంద్ర, బషీర్,శ్రీనాథ్, ఎపిఎం అంబమ్మ, ఎపిఓ గౌరీబాయి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ, పోతులపాడు సర్పంచ్ పల్లె నిర్మలమ్మ, వైకాపా నాయకులు శివానందరెడ్డి,మహేశ్వరమ్మ, రమేష్‌గౌడు, తూడిచెర్ల సర్పంచ్ బాలమద్దిలేటి, జంగాల పెద్దన్న, కరుణాకరెడ్డి, ఉస్మాన్ భాష,సుధాకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ



**ఆలూరు రూరల్,జనవరి 24,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మణేకుర్తి గ్రామంలో మంగళవారం శ్రీ శక్తి దేవమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం,దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోట్ల సుజాతమ్మకు మణేకుర్తి గ్రామ తెదేపా నాయకులు ఘనస్వాగతం పలికారు. దేవాలయంలో దేవమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మణేకుర్తి తెదేపా నాయకులతో పాటు టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు,టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి,తెలుగు యువత నాయకులు పెద్దఎత్తున పాల్గొనా న్నరు.

# బేటీబచావో... బేటీ పడావో కార్యక్రమం



**ఆదోనిటౌన్, జనవరి24, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమో రియల్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బేటీబచావో-బేటీ పడావో కార్యక్రమాన్ని సీడీపీఓ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు సీడీపీఓ విద్యార్థినులకు పలు సూచనలు తెలియజేశారు. సమాజంలో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాలు, పిల్లలకు, మహిళలకు సంబం ధించిన హెల్ప్‌లైన్ నంబర్‌లు, దిశా యాప్ గురించి దిశానిర్దేశం చేసి, అక్రమ రవాణా, విద్య, పోషణ, వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కలిప ంచారు. 6, 7,వ తరగతి బాలికలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, తరగతి బాలికలకు డ్రాయిర్‌పోటీలు నిర్వహించి, 8, 9వ తరగతి బాలికలకు క్విజ్ పోటీు నిర్వహి ంచారు. గెలుపొందిన విజేతలకు బహుతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో సూపర్‌వైజర్‌లు మహాదేవి, మహిళా పోలీసులు వినీల, హైమావతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# బాలికలు చదువులో రాణించాలి

**కౌతాళం, జనవరి24, ప్రభాతవార్త ;** బాలికలు హక్కులు గురించి తెలుసుకోవాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని వైసీపీ నాయకులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి, సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను సీడీపీఓ నిర్మలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల దినోత్సవ వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బాలికలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే రాము, బారికి ఈరన్న, బారికి వెంకోబా తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా కేంద్ర కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

**నందికొట్కూరు, జనవరి 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సి.ఐ. ఆధ్వర్యంలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతు భరోసా కేంద్రంలోని రిజిష్టర్లు, పరికరాలు మరియు అధికారుల పనితీరును, రైతులు పంట నమోదు చేసుకున్న రికార్డులను పరిశీలించారు. కేం ద్ర పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు మరియు గ్రూపుల ద్వారా రైతులు తీసుకున్న పనిముట్ల వివరాలు వాటిని రైతులు సద్వినియోగం చేసుకున్నారా లేదా అని తెలుసుకున్నారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం రైతులకు ఇస్తున్నారా లేక అవకతవకాలకు పాల్పడుతున్నారని విచారించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.షణ్ముకం, మండల వ్యవసాయశాఖ అధికారిణి బి.శ్రావణి, రోహిత, భావన, రైతులు పాల్గన్నారు.

## కుమార స్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి24, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉద యం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమా స్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా)నిర్వహి ంచబడింది. ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఈఓ లవన్న లు పాల్గొన్నారు. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలిసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణ పతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## సేఫ్ సిటీనే ప్రధాన లక్ష్యం



**కర్నూలు క్రైమ్, జనవరి, 24, ప్రభాతవార్త ః**-కర్నూలు నగరా న్ని సేఫ్ సిటీగా మార్చేందుకు కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ రాత్రి గస్తీకి 22 వాహనాలను 2022 డిసెంబర్ 31న ఏర్పాటు చేశారు. ఎస్పి ఆదేశాల మేరకు కర్నూలు పట్టణంలో రాత్రి గస్తీని మరింతం కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను పోలీసు వాహనాలను ఏర్పాటు చేశామని కర్నూలు పట్టణ డిఎస్పీ కెవి మహేష్ తెలిపారు. కర్నూలు పట్టణ ప్రజలకు ఎక్కడ సమస్యలున్నా కాలనీలు వీధులలో పరిసర ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ చేయాలని కోరినట్లయితే కర్నూలు పోలీసు వైబ్ సైట్‌లో హెచ్‌టిటిపి://కర్నూలుపోలీసు.ఇన్/సేఫ్ సిటీ లింకును క్లిక్ చేయాలన్నారు. ఈ లింకును క్లిక్ చేసిన తర్వాత పేరు మొబైల్ నంబర్ సమస్య ఏ ఏరియాలో పోలీసు పెట్రోలింగ్ గస్తీ ఏ పోలీసు స్టేషన్ పరిధి ఏ సమయంలో పోలీసు పెట్రోలింగ్ కావాలని అనే విషయాలను నమోదు చేసి సబ్ మిట్ చేసి వివరాలు తెలియజేయాలన్నారు. కర్నూలు సేఫ్‌సిటీ పోలీసులు ప్రతి రోజు రాత్రి 7 నుండి ఉదయం 5 వరకు రాత్రి గస్తీ నిర్వహిస్తారన్నారు. ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ అసాంఘిక కార్యకలపాల అడ్డుకట్ట పై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ఇప్పటి వరకు హెచ్‌టి టిపి://కర్నూలుపోలీసు.ఇన్/సేఫ్ సిటీ లింకును క్లిక్ చేసి కర్నూలు పోలీసు వెబ్‌సైట్ ద్వారా 79 మంది ఫిర్యాదులు నమోదు చేసి లబ్ధి పొందారని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఏమ్మేల్యే

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి24, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపు ణ్యక్షేత్రంను మంగళవారంనాడు మంత్రాలయం ఏమ్మేల్యే బాలనాగిరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకునా ్నరు. ఈక్రమంలో వారికి ఆలయ రాజగోపురం వద్ద అలయ ఆదికారులు, అర్చకస్వా ములు సంప్రదాయ బద్ధంగా సాదర స్వాగతం పలికారు. తదుపరి ఆదికారులు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాల యాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి, లడ్డూప్రసాదాలను అందజేసారు.



లడ్డూ ప్రసాదాలను అందజేస్తున్న ఈఓ లవన్న

# 70 ఏళ్లుగా సాధించని అభివృద్ధి నేడు జగనన్నతో సాధ్యం

- చేతులు కట్టుకొని.. నిలబడే సాంప్రదాయాలకు చెక్...
- హామీలన్నీ నెరవేర్చాం.. ఎన్నికల్లో గెలిపించి మళ్లీ సి.ఎంగా జగనన్ననే... చేద్దాం !
- వచ్చే ఎన్నికల్లో కోడుమూరు బరిలో నేనే.. గెలిపించండి... !
- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



**కోడుమూరు, జనవరి 24, ప్రభాతవార్త ః** 70 ఏళ్లుగా ఏ ప్రభుత్వం సాధించని అభివృద్ధి నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమైందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. మంగళవారం కోడుమూరు మండలం గోరంట్ల గ్రామ సమీపాన ఉన్న హంద్రీ నదిపై రూ.21 కోట్లతో తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభకు కోడుమూరు, పత్తికొండ నియోజకవర్గాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభ నుద్దేశించి ఎమ్మెల్యే సుధాకర్ ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రెండు ప్రాంతాల మధ్య ఉన్న హంద్రీ నదీతీర మార్గం నుంచి వెళ్లే ప్రజలు నరకయాతన పడ్డారన్నారు. ఇక్కడ వంతెనను నిర్మించేందుకు రెండు ప్రాంతాలకు చెందిన ఇద్దరు పెద్దనేతలు కేంద్ర మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పలు సార్లు అధికార హోదాలు చేపట్టినా ఇక్కడి ప్రజలు పడే భాదలను గుర్తించ లేక పోయారన్నారు. ఈ సమస్యలపై ప్రజలు ఆ పెద్ద నేతల దగ్గర చేతులు కట్టుకొని నిలబడి అనేక సార్లు వారికి ప్రతిపాదించినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అలాంటి వాతావర్ణం మధ్య తాను కూడా ఉన్నానని, చదుకునే రోజుల్లో పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావన్నారు. రాష్ట్రంలో జగనన్న పాలన రావడంతో నిలబడే పద్దతులకు చెక్ పడ్డాయన్నారు. గత 2020 నవంబర్ 27వ తేదిన ఈ మార్గాన పాదయాత్ర నిర్వహించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఎన్నికలల్లో గెలిచిన ఏడాదిల్లోగా గోరంట్ల హంద్రీపై వంతెనను నిరి ్మస్తానని హామిచ్చారన్నారు. ఆ హామీ నేడు పరిష్కారం అయ్యిందని, పాదయాత్రలో ఇప్పటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రతిపక్ష నేత తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 14 సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి కోడుమూరు ప్రాంతానికి చేసింది ఏదీ లేదన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన పథకాలన్నీ విఫలమయ్యావన్నారు. జగనన్న చేపడుతున్న పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు నేడు లక్షాధికారులయ్యారని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎన్నికల్లో జగనన్నను గెలిపిస్తే సామాన్యులంతా కోటీశ్వరలవుతారని డాక్టర్ సుధాకర్ అన్నారు. కోడుమూరు నియోజకవర్గ ప్రజలకు వైకాపా ప్రభుత ్వం ద్వారా వచ్చే పథకాలన్నీ ఇక్కడ విజయవంతం అయ్యావని, ఈ పథకాలకు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారని, ప్రజల అండదండలతోనే వచ్చే ఎన్నికల్లో తానే బరిలో ఉంటానని, ప్రజలంతా తనకు అండగా ఉండి గెలిపించాలని కోరారు.

**175 స్థానాలు సాధిస్తాం ః పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ః** మూడున్నర ఏళ్లుగా రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో నూటికి 99 శాతం నెర వేర్చారని, వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధితోనే వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలు రావడం ఖాయమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గోరంట్ల హంద్రీ నదిపై వంతెన లేక పోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఈ మార్గాన జగనన్న పాదయాత్ర చేయడంతోనే వంతెన వచ్చిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలులోకి తెచ్చిన గ్రామ సచివాలయాలు, వాలెంటీర్ల వ్యవస్థ వల్ల మధ్యవర్థుల ప్రమేయం లేకుండా పోయిందని, వీటి వల్ల అవినీతిని రూపుమాపిన ఘనత వైకాపాకే దక్కిందన్నారు. కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవకుమార్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో మానవ అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుపర్చిన పథకాలు దేశంలో ఏ ప్రభుత్వానికి చేతకాక పోయిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో విద్య, వైద్యం కోసం ప్రధాన ఎజెండాగా సాగుతోందన్నారు. అనంతరం కర్నూలు నగర మేయర్ బివై రామయ్య, గోరంట్ల సర్పంచ్ సద్దల బాలక్రిష్ణలు కూడా ప్రసంగించారు. ఈ కార్యమంలో కోడుమూరు, గూడూరు, క్రిష్ణగిరి మండలాలలోని ఆయా గ్రామాల వైకాపా నాయకులు భీమేశ్వరరెడ్డి, మోదీన్, రమేష్, లాయర్ ప్రభాకర్, ఏకాంబరం, నంద్యాలశ్రీను, అస్లాం, ఎల్. వెంకటేశ్వర్లు, చనుగొండ్ల దౌలత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు - ఆర్థికశాఖ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల, జనవరి24, ప్రభాతవార్త:** ప్రస్తుత మానసిక ఒత్తిడి ప్రపంచంలో ఆలయాలు ప్రశాంతతకు నిలయాలుగా భావించి నియోజకవర్గంలోని ఆలయాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ చెన్నకేశవ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ విఘ్నేశ్వర, శ్రీ వేణుగోపాల, శ్రీ మాధవ స్వామి ఆలయాలతోపాటు కళ్యాణమండపం నిర్మాణానికి వేదపండితులు జ్వల చక్రవర్తి, కళ్యాణ చక్రవర్తిల ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భూమిపూజ చేశారు. ముందుగా వెంకటేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి, ఆంజనేయస్వాములతోపాటు వాసవి కన్యకాపరమేశ్వ రిని మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన సూర్యభల్లాని, ఆర్యవైశ్య ప్రముఖులు గుండా గోపాల్, గ్రూప్ టెంపుల్స్ మాజీ చైర్మన్ గుండా జగన్‌మోహన్ తదితరులు పూలమాలలు, దుశ్శాలువలతో మంత్రిని సత్కరించారు. అనంతరం మంత్రి షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్స వం సందర్భంగా బాబాను దర్శించుకునేందుకు వెళ్లగా ఆలయ కమిటీ ప్రతినిధులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ గ్రానైట్ అండ్ స్టోన్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో అయ్యలచెరువులో ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆర్థిక మంత్రి ప్రారంభించారు. సమాజ సేవలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావడం అభినందనీయమని మంత్రి అన్నారు. ఆయా కార్యక్రమాలలో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, బాబుల్‌రెడ్డి, చంద్రారెడ్డి, ముర్తుజావలి, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ గ్రానైట్ అండ్ స్టోన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు పురుషోత్తం, ప్రేమ్ స్వరూప్, స్టార్ ఆజామ్, మల్లికార్జున, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, పారి శ్రామికవేత్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన

## ఎస్సీల సంక్షేమ పథకాలు తక్షణమే అమలుచేయాలి



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**కర్నూలు న్యూసిటి, జనవరి 24, ప్రభాతవార్తః** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీల 31 సంక్షేమ పథకాలను తక్షణమే అమలుచేయాలని కృష్ణదేవరాయల సర్కిల్ నందు రాయలసీమ మాదిగ దండోర అధ్వర్యంలో రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. కార్యక్రమానికి మాదిగ దండోర వ్యవస్థాపకులు అనంత మాదిగ, టిడిపి నగర కార్యదర్శి నంది మధు, వినోద్‌కుమార్ చౌదరి, మహిళా నాయకురాలు రెడ్డిపోగు కళావతి, అమల, అంజనమ్మ, యశోదమ్మ, ఎమ్మిగనూరు ఆర్ఎండి కన్వీనరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మాదిగ దండోర వ్యవస్థాపకులు అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ఎస్సీలకు కార్పొరేషన్ ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రద్దుచేసి నిధులు దారిమల్లించిందని ఆరోపించారు. రద్దుచేసిన పథకాలను తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే బేస్ట్ అవలేబుల్ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడతామని హెచ్చరించారు. బాబాసాహెబ్ అంబేద్కర పుణ్యాన ఎస్సీ ఎమె ్మల్యేలుగా ఉన్న 28 మంది వెంటనే సిఎం చర్చించి సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగేలా చూడాలని లేనిపక్షంలో దళితవాడలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈసందర ్బంగా టిడిపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి నిరాహారదీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రాగానే ఎస్సీ పథకాలన్ని అమలుచేస్తు దళితులను అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలిపారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించి పేదవారిని ఇంకా పేదవారిగా చేస్తున్నారని విమర్శించారు. అనంత, ప్రదీప్, వినోద్, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**తుగ్గలి, జనవరి 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఢిల్లీ నుండి వచ్చిన కేంద్ర నీతి అయోగ్ బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలను వారు క్షేత్రస్థాయిలో వివరంగా తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రోగులకు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రి ఆవరణం ముందు శుభ్రంగా అహ్లాదకరమైన వాతావరణం ఉండడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. 108అంబులెన్స్ సర్వీసులను, గర్భవతులకు అందుతున్న వైద్యసేవలు నెలకు ఎంతమంది గర్భవతులు డెలివరీ అవుతున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుండి వచ్చిన సీనియర్ కన్సల్టెంట్ నీటి అయోగ్ డాక్టర్ సుమన్ అరోరా, కన్సల్టెంట్ నీటి అయోగ్ జైజ్సీ మిశ్రా, యంగ్ ప్రొపెసర్ నీటి అయోగ్ శేషలు హాజరై మాట్లాడుతూ తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చక్కగా వైద్య సేవలు అందుతున్నాయా అందుకు సంబంధించి రికార్డులు కూడా క్రమ పద్ధతిలో ఉన్నాయని కాన్పులు కూడా ఇచ్చిన టార్గెల్ ప్రకారం జరుగుతున్నాయని తెలిపారు. ఇలాగే దేశవ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవల వివరాలను సేకరించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఇప్పటిలాగే స్థానిక వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ వారి మన్ననలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ సుబ్రమణ్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామ్‌గిడ్డయ్య, డిపిఎంఓ డాక్టర్ ఉమా, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయరాజు, తుగ్గలి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొనా ్నరు.

## గణతంత్ర వేడుకలు అద్భుతంగా నిర్వహించాలి



**నంద్యాల క్రైం, జనవరి 24, ప్రభాతవార్తః** ఈనెల 26వ తేదిన జరగనున్న గణతంత్ర వేడుకలను అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో గణతంత్ర వేడుకల కొరకు పోలీస్ కవాత్ రిహార్స్‌ను నిర్వహించారు. ఆయనతో పాటు ఆర్ఐ సుధాకర్, అడిషనల్ ఎస్పీ రమణ, ఎఎస్పీ చంద్రబాబు, ఎఆర్‌డిఎస్పీ సుంకరయ్య, ఆర్ఐ పోతురాజులు ఉన్నారు. ఈసందర ్బంగా ఎస్పీ మాట్లాడుతూ అద్యంతంగా సాగిన కవాతు రిహార్సల్స్‌లో పోలీసు అధికారులు, ఎన్‌సిసి స్కౌట్ విద్యార్థులు, పోలీస్‌బ్యాండ్ ప్రదర్శన కనులపండువగా ఉందని అన్నారు. కవాతు వాహనంలో పర్యటించి పరిశీలించారు. బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దకు చేరుకోవడానికి అనంతరం ద్వితీయ పా ్యరడైజ్ ఫర్ డే మార్చింగ్ నిర్వహణతో పూర్తి అవుతుందన్నారు. వేదికలకు ముఖ్యఅతిధులుగా పాఠశాల విద్యార్థులు హాజరవుతారు. పటిష్టమైన భద్రతా చర్యలతో ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటే గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు-ఇద్దరికి గాయాలు



**వెల్దుర్తి, జనవరి24, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారిపై చెరుకులపాడు క్రాస్‌రోడ్ వద్ద మంగళవారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు కోడుమూరుకు చెందిన మద్దిలేటి, హరిచంద్రప్రసాద్ అనే ఇద్దరు తమ బైక్‌పై వస్తూ వెల్దుర్తి హైవే ఎక్కాక చెరుకులపాడు రోడ్డుకు వెళ్తున్న సమయంలో వారు ఇండికేటర్ వేయకుండా తిరుగగా వెను వైపు వస్తున్న హైదరాబాద్ నివాసి కిశోర్‌కుమార్‌కు చెందిన ఏపి 29 ఏఎం 3003 అను నెంబర్ గల కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు ఎగిరి కిందపడ్డారు. ఇద్దరికి రక్తగాయాలు అయ్యాయి. వీరిని పైలెట్ ఉస్మాన్‌బాష 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి ; పీడీ అమరనాథరెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న పీడీ అమరనాథ్‌రెడ్డి

**కౌతాళం, జనవరి24, ప్రభాతవార్త ;**

ప్రజలు వలసలు వెళ్లకుండా స్థానికంగా కల్పించే ఉపాధి పనుల్లో పాల్గొని గిట్టుబాటు వేతనం పొందాలని ఎన్ఆర్ఈజీఎస్ పీడీ అమరనాథ్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని పొదలకుంట, గోతులదొడ్డి, గుడికంబాలి గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పీడీ అమరనాథ్ రెడ్డి వలసల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూఈ వలసలు పోవడంతో కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్ అంధకారమవుతుందని, కుటుంబంలో ఏదైనా నష్టం జరిగితే కుటుంబం రోడ్డు మీద పడే ప్రమాదం ఉటుందన్నారు. గ్రామాల్లో ఉండి జీవనోపాధికి హార్టికల్చర్, ఆకు, పూలు, పండ్లు, తోటలను ప్రోత్సహించాలన్నారు. మండలంలో వలసలబాట పడుతున్న గ్రామాల ప్రజలు నివారణ చర్యలకు ఎప్పటికప్పుడు ఉపాధి పనులు చేపడతామన్నారు. పంటల సాగులో రాణించేలా ప్రోత్సహిస్తామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ పంట పొలంలో బోర్లు వేసుకుని పంటల మార్పిడి చేసుకుని అధిక లాభాలు పొందాలన్నారు. గ్రామంలో ఎవరైనా బోర్లు వేసుకోని వారు ఉంటే సచివాలయంలో పేర్లను నమోయి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, ఏపీఓ జుబేర్, ఈసీ ఖాదర్‌బాషా, టీఏ తిరుమలేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## మనకు అన్నితానైన జగనన్నను మళ్లి అశీర్వదించండి - కాటసాని



మహిళలకు అందించిన అర్థిక సహాయాల పత్రాలను అందిస్తున్న యంయల్ఎ

**కోవెలకుంట్ల, జనవరి 24, ప్రభాతవార్త :** మన కుటుంబాల అర్థిక స్థితిగుల్లో అన్ని తానైన జగన్నను మళ్లి అశీర్వదించాలని యంయల్ఎ కాటసాని రామిరెడ్డి కోరారు. గడప గడపకు కార్యక్రమంలో బాగంగా మంగళవారము నియోక వర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలోఉన్న 5వ సచివాయల పరదిలోని యల్‌యంకాంపౌండు, స్వామినగరు, శ్రీరామనగరు కాలనీల్లో అయన పర్యటించారు. ఈకార్యక్రమంలో మూడు కాలనీల్లో అయనకు మహిళలు అపురూపస్వాగతము పలికారు. ఈయనతో పాటు గ్రామ సర్పంచు మెట్ల సరళ, జెడ్‌పిటిసి సభ్యులు వెంకటలక్ష్మమ్మ మాజీ మార్కెట్ యాడు చైర్మన్ నాగార్జునరెడ్డి, మార్కెట్ యాడు చైర్మన్ కామేశ్వరమ్మ, చిక్కెపల్లె రామకృష్ణారెడ్డి, చిక్కెపల్లె ప్రసాదరెడ్డి, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి, డాక్టరు రామిరెడ్డి, ఈఓ బాలాంజనేయులు యంపిడిఓ మహమ్మద్‌దౌలా, తహశీలుదారు పుష్పకుమారి అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ పాదయాత్ర మన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ లని ్న ంటిని నేరవేర్చాడని చెప్పారు. కాని ప్రతిపక్షాలు అభూత కల్ప సృష్టి నిత్యము అసత్యాలు మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పలాలు అందాయని చెప్పారు. అలాగే అబివృద్దిని చేసి చూపిస్తాడని చెప్పారు. అందుకే మనము అందరము అన్న జగనన్నకు అండగా నిలబడి మళ్లి అయనే రావాలని కకోరుకోవాలని పిలుపు నిచ్చారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

### పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, జనవరి24, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో 91వ సచివాలయం 35వ వార్డులోని ఉమామహేశ్వరమ్మనగర్ మరియు అయ్యప్పనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు పలువురు కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడప గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న జనరంజక పాలన గురించి మరియు అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చూడాలని సంబంధించిన సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే వలంటరీని ప్రతి రోజు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు మరియు అర్హత కలిగిన ప్రతిఒక్కరికి నవరత్న పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే వలంటరీలు సరిగా పనిచేయకపోయిన, వార్డుల్లో తిరగకపోయిన తక్షణమే తీసివేయాలని సంబంధించిన అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే కార్పొరేటర్ మాధురి మాట్లాడుతూ వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించామని రాబోయే కాలంలో ఎమ్మెల్యే సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తామని ఆమె తెలియజేశారు. వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ మాధురి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్తానిక వార్డు కార్పొరేటర్ సాపూరి మాధురి, సాపూరి వీరయ్య, సాన శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌లా జైలు జీవితం మా నాయకుడికి లేదు



**కర్నూలు న్యూసిటి, జనవరి 24, ప్రభాతవార్తః** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాదిరి మా నాయకుడు నారా లోకేష్‌కు జైలు జీవితం లేదని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం నారా లోకేష్ పాదయాత్ర విజయవంతానికై జిల్లా తెలుగుయువత అధ్యక్షులు ఎస్ అబ్బాస్ అధ్వర్యంలో నగరంలోని బుధవారపేటలోని శ్రీశ్రీ కనకదురా ్గమ్మ దేవాలయంలో టిజి భరత్, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా పాలనలో చదువుకున్న యువకులు ఉద్యోగాలు లేక రోడ్లపాలవుతున్నారని రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడంలో ముఖ్యమంత్రి జగన్ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. సరైన ప్రభుత్వ ప్రోత్సాహకం లేక నిరుదో ్యగ యువతీ యువకులు ఏమిచేయని దిక్కుతెలియన స్థితిలో ఉన్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు లేక నిసా ్సహాయస్థితిలో ఉన్నారన్నారు. వైకాపా ప్రజావ్యతిరేక పాలనతో విసిగిపోయారని వారందరికి నేనున్నానని నారా లోకేష్ పాదయాత్ర చేసేందుకు ముందుకువచ్చారని తెలిపారు. ఈపాదయాత్ర 400 రోజులు, 4 వేల కిలోమీటర్ల నిరాటంకంగా కొనసాగు తుందని తెలిపారు. కార్పొరేటర్ షెక్ జక్యా అన్సారీ, పార్టీ నాయకులు గున్నా మార్కు, రామాంజనేయులు, నాగేంద్రకుమార్, రవికు మార్, బాలవెంకటేశ్వర్‌రెడ్డి, జేమ్స్, సంజీవలక్ష్మీ, పేరపోగు రాజు, నరసిం హులు, చంద్రకళాబాయి, టివి రాజ్యలక్ష్మీ, అఖీల్, దావీదు బాబు పాల్గొనా ్నరు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు

**నంద్యాల, జనవరి 24, ప్రభాతవార్తః** మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నా రని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీ హాల్‌లో స్త్రీ శిశుసంక్షేమశాఖ అధ్వర్యంలో జాతీయ బాలికల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జ్యోతి ఎంపీ పోచా, కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ముని ్సపల్ చైర్మన్ మాబున్నిసా, ఇతర అధికారులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టరు మాట్లాడుతూ బాలికలు అన్నిరకాల పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులతో ఉత్తీర్ణత సాధిస్తున్నారని ఈమేరకు చదువులు మధ్యలో అపకుండా నిరంతరం కొనసాగించేందుకు ప్రతే ్యక శ్రద్ద తీసుకోవా లన్నారు. ఎంపీ పోచా మాట్లాడుతూ మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుటుందన్న నినాదంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాల లబ్ధినంతటిని మహిళలకే వర్తించేలా చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే రాజకీయంగా మహిళలకు అన్ని పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించి ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించారన్నారు. మల్టీనేషనల్ కంపెనీ సమావేశాల్లో 50 శాతం మహిళలే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. సిడిపిఓ లీలావతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జిల్లాలో రీచ్ కార్యక్రమం ద్వారా బాల్యవివాహాలను అరికట్టడం, రక్తహీనతను అధికమించే మార్గాలపై జిల్లావ్యాప్తంగా మహిళల్లో, బాలికల్లో విస్తృత అవగాహన కల్పిస్తు న్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టరు, ఎంపీ, చైర్మన్ తదితర అధికారులు మహిళల సంరక్షణపై ముద్రించిన పోస్టర్‌ను విడుదల చేసి పుస్తకాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈకార్యక్రమంలో ట్రెజరీ డిడి లక్ష్మీదేవి, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, శాస్త్రవేత్త డా.రామకృష్ణ, బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వెంకటేశ్వర్లు, మదర్‌సొసైటి ప్రతినిధి రామారావు, వరల్డ్ విజన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

